జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 16 సంచిక 130 విశాఖపట్నం మంగళవారం 02 జనవరి 2024 8 పేజీలు వెల : 5.00

SNEHA MACS LTD
Ph : 040-23233989
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
Regd. No. TS/ DCO/HYD/MACS/2017?314 Dt 30th May 2017
స్నేహ పెన్షన్ స్కీమ్
చేరండి ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోండి
01 జనవరి 2021 నుండి 7 సం॥ల పాటు డిపాజిట్ చేసిన వారికి డబుల్ ఎమౌంట్ ఇవ్వబడును
సంవత్సరానికి 11% వడ్డీ ఇవ్వబడును
మీ డిపాజిట్ లభించే వడ్డీ

| | |
|---|---|
| రూ. 1,00,000/- | రూ. 11,000/- |
| రూ. 5,00,000/- | రూ. 55,000/- |
| రూ. 10,00,000/- | రూ. 1,10,000/- |

మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు చదువుకు, పెళ్ళికోసం కానుకగా మీ డిపాజిట్ 7 సం॥లకే రెట్టింపు (Double)
డాక్టర్ కె. శివభాగ్యారావు IRS, VRS చైర్మన్
ఎస్. రామకృష్ణ మ్యాక్స్ ప్రెసిడెంట్, సెల్ : 9133312134

# నయా ప్లాన్

## అసెంబ్లీ, ఎంపీ అభ్యర్థుల ఖరారు

- వెంటనే ప్రచారం.. దంచుడే దంచుడు
- సుడిగాలి పర్యటనలు.. భారీ జన సభలు
- సమ్మోహన ప్రసంగాలు.. సంక్షేమం సరేసరి
- ఇక అభివృద్ధే తారక మంత్రం
- ఇదీ సీఎం జగన్ ప్రణాళిక



ఎన్నికల్లో.. ఎన్నో కలలతో ఏపీలోని అధికార పార్టీ తన దూకుడు పెంచుతోంది. ప్రత్యర్థులకు అందనంత దూరం పరుగులు పెడుతోంది. ప్రజలను ఆకట్టుకునే ప్రచార సామాగ్రిని సర్వసన్నద్ధం చేస్తోంది. ప్రజల మదిని కదిలించే వాగ్దాటికి అవసరమైన మాటల తూటాలను సిద్ధం చేస్తోంది. తమ పార్టీ నాయకుడు వేదికపై సంధించే పశ్నలతో జనం ఉర్రూతలూగాలి. ఉత్సాహంతో కేరింతలు కొట్టాలి. ఇదీ ఏపీ వైసీపీ నయా వ్యూహం. ఇందులో మరీ ముఖ్యం ఇప్పటి వరకూ నవరత్నాల జల్లుతో జనాన్ని సమ్మోహన పర్చిన జగనన్న ఇక అభివృద్ధి తారక మంత్రంతో జనాన్ని కదిలించున్నట్టు తెలుస్తోంది. సర్వ జన సంక్షేమం, సర్వ జన సాధికారిత , సర్వజన ఆరోగ్య సురక్ష ఫలితాలను గుర్తు చేయటమే కాదు... ఈ సారి అభివృద్ధిని తెర మీదకు తీసుకురానున్నారు. అటు సంక్షేమం, ఇటు అభివృద్ధికి పీటం వేసేది వైసీపీయే అని తేల్చిచెప్పనున్నారు.

ఏపీ సీఎం, వైసీపీ అధినేత జగన్.. వచ్చే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలకు పక్కా ప్రణాళికను రచించారు. అమలుకు సై అంటున్నారు. ఇప్పటికే అసెంబ్లీ నియోజకవర్గాల్లో అభ్యర్థుల పేర్లను ఖరారు చేసే ప్రక్రియను చకచక నిర్వహిస్తున్నారు. జనవరి 10 నాటికి అభ్యర్థుల ఎంపిక పూర్తి కావటం తథ్యమని వైసీపీ కీలక నేతలు చెబుతున్నారు.ఎంపీ అభ్యర్థుల ఎంపికను కూడా ఆయన పరిశీలిస్తున్నారు. ఏతావాతా అటు అసెంబ్లీ, ఇటు పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేయనున్న అభ్యర్థుల ఎంపిక క్రతువును జనవరి 15నుంచి 20 మధ్యలో పూర్తి చేయనున్నారు.

**మార్పులు, చేర్పులు ఉండే ఛాన్స్..**

ఇక, ఎక్కడైనా సంక్లిష్ట స్థానాలు సహా టీడీపీ, జనసేన కూటమి అభ్యర్థుల ఎంపిక అనంతరం .. మార్పులు, చేర్పులు ఉంటే, తర్వాత నెల రోజుల్లో చేస్తారు. ఇతమిద్దంగా జనవరి 20 నాటికి అభ్యర్థుల ఎంపికనుపూర్తి చేస్తారు. ఇక, ఈలోగానే.. జనానికి ఇవ్వాల్సిన పథకాలు, చేయాల్సిన పనులను సమీక్షించి.. ఆయా పనులనూ పూర్తి చేయాలని జగన్ నిర్ణయించు కున్నారని, పార్టీ కీలక నాయకులు చెబుతున్నారు. ఫిబ్రవరి చివరి వారంలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ కోసం అసెంబ్లీ సమావేశాలను నిర్వహిస్తారు. ఇవి మార్చి 5 నుంచి 10 లోపు జరుగుతాయి... ఇక, ఆ తర్వాత ఎలాగూ ఎన్నికల షెడ్యూల్ వస్తుంది. ఈ స్థితిలో.. జనవరి 21 నుంచి సీఎం జగన్ పక్కా స్కెచ్‌తో జనంలోకి దూసుకు వస్తారు..

**దంచుడే దంచుడు..**

ఇక ఏపీలోని జిల్లాల వారీగా.. సుడి గాలి పర్యటనలు,భారీ జనసభలు.. సమ్మోహిత ప్రసంగాలతో ఏపీ సీఎం దంచి కొట్టనున్నారు. గత ఎన్నికల్లో.. అమ్మ. చెల్లెమ్మ సమానంగా శ్రమించారు... ఈ దఫా వారు వారిద్దరూ దూరమైన తరుణంలో.. అంతా జగన్నన్న పైనే భారం పడుతోంది. దీంతో ఎన్నికల ప్రచారంలో కనీసంలో కనీసం 50 రోజుల పాటు సుడిగాలి పర్యటనలు చేయటం.. ప్రతిపక్షాల ప్రచారానికి దీటుగా ప్రజలను ఆకర్షించేందుకు ఏపీ సీఎం జగన్ పకడ్బంధీ పథకాన్ని రచించినట్టు తెలుస్తోంది. ఎక్కడా ఒక్క జిల్లాసూ వీడకుండా.. జిల్లా అభివృద్ధికి వరాల వర్షాలు కురిపించే రీతిలో ఆయన ఎన్నికల ప్రచారానికి కసరత్తు ప్రారంభించారని సమాచారం.



# ఘనంగా మాస్టర్ కీ టీవీ ఛానల్ కేంద్ర కార్యాలయంలో

## నూతన సంవత్సర వేడుకలు..

హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి): నూతన సంవత్సర వేడుకలు మాస్టర్ కీ ఛానల్ కేంద్ర కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి **ఆల్ తెలుగు ప్రజాపార్టీ** జాతీయ అధ్యక్షుడు, స్నేహ సంస్థల చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు హాజరయ్యారు. విశిష్ట అతిధిగా అసిస్టెంట్ డైరెక్టర్ , డైరెక్టర్ ఆఫ్ హెల్త్ షాహీబా బేగం పాల్గొనగా నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కటికల శివ భాగ్యారావు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు, మాస్టర్ కీ ఛానల్, స్నేహ సంస్థల సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అందరికి అన్ని రకాలుగా ఈ సంవత్సరం అభివృద్ధి కలగాలని ఆకాంక్షించారు. షాహీబా బేగం మాట్లాడుతూ మాస్టర్ కీ ఛానల్, స్నేహ సంస్థలు దినదినాభివృద్ధి చెందాలని, అందరు ఆయురారోగ్యాలతో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నేహ సంస్థల హెచ్ ఆర్ పద్మా శర్మా, మాస్టర్ కి టీవీ ఛానల్ అవుట్ పుట్ ఎడిటర్ వాసుదేవన్, ఇన్పుట్ ఎడిటర్ దుర్గాప్రసాద్, మధు మరియు స్నేహ గ్రూప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నిప్పులు చిమ్ముతూ నింగిలోకి రాకెట్

## పీఎస్ఎల్వీ-సీ58 ప్రయోగం సక్సెస్

- నిర్ణీత కక్ష్యలోకి ఎక్స్‌పోశాట్
- మరో బుల్లి ఉపగ్రహాలు కూడా
- ఎక్స్‌రే మూలాలు అన్వేషించడమే లక్ష్యం
- సంతోషం వ్యక్తం చేసిన ఇస్రో సైంటిస్టులు

**కొత్త ఏడాది తొలి రోజున ఇస్రో చేపట్టిన పీఎస్ఎల్వీ-సీ58 రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. 25 గంటల కౌంట్‌డౌన్ అనంతరం నిప్పులను వెదజల్లుతూ రాకెట్ నింగిలోకి విజయవంతంగా వెళ్లింది. దీంతో ఈ ఏడాది ఇస్రోకు శుభారంభం లభించింది. సోమవారం ఉదయం 9:10 గంటలకు పీఎస్ఎల్వీ-సీ58 రాకెట్ నింగిలోకి ప్రవేశించింది.**

**ఎక్స్‌రే పోలారిమీటర్ ఉపగ్రహం..**

పీఎస్ఎల్వీసీ 58 రాకెట్ ద్వారా 480కిలోల ఎక్స్‌రే పొలారిమీటర్ ఉపగ్రహాన్ని (ఎక్స్‌పోశాట్ ) నింగిలోకి పంపించారు. ఈ ఎక్స్‌పోశాట్ తోపాటు కేరళ యూనివర్సిటీ విద్యార్థులు రూపొందించిన విమెన్ ఇంజినీర్డ్ శాటిలైట్ ఉపగ్రహాన్ని పీఎస్ఎల్వీసీ 58 రాకెట్ నింగిలోకి మోసుకెళ్లింది. ఎక్స్‌పోశాట్ తో పాటు మొత్తం పది బుల్లి ఉపగ్రహాలను కూడా భూ కక్ష్యలోకి ప్రవేశపెట్టారు. ఎక్స్‌రే మూలాలను అన్వేషించడమే లక్ష్యంగా ఈ ప్రయోగాన్ని చేపట్టారు.ఎక్స్‌రే పోలారిమెట్రీ ఉపగ్రహాన్ని ఇది అంతరిక్షంలోకి మోసుకెళ్లింది. ఇమేజింగ్, టైం డొమైన్ అధ్యయనాలు, స్పెక్ట్రోస్కోపీపై దృష్టి సారించి. మునుపటి మిషన్ల మాదిరిగా కాకుండా.. ఎక్స్‌రే మూలాలను అన్వేషించనుంది ఎక్స్ పోశాట్.

# మణిపూర్‌లో కాల్పులు.. మరోసారి హై అలర్ట్



ఇంఫాల్ : మణిపూర్‌లో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. సాయుధ దుండగులు మరియు పోలీస్ కమాండోస్ మధ్య జరిగిన కాల్పుల్లో ఓ కమాండోకి తీవ్ర గాయాలైనట్లు అధికారులు తెలిపారు. దీంతో మయన్మార్ సరిహద్దులోని మోరే జిల్లాలో మరోసారి కర్ఫ్యూ విధించినట్లు వెల్లడించారు. కుకీ కమ్యూనిటీకి చెందిన తెంగ్నౌపాల్‌లోనే మోరే జిల్లా కూడా ఉంది. మైతేయి కమ్యూనిటీ దాడుల్లో ఈ ప్రాంతం కూడా తీవ్రంగా ప్రభావితమైంది. శనివారం మధ్యాహ్నం 3.45కి సాయుధ దుండగులు పోలీస్ కమాండోలపై కాల్పులు జరిపారని, సాయంత్రం 5.30 వరకు కాల్పులు కొనసాగాయని దీంతో జిల్లాలో హైఅలర్ట్ ప్రకటించినట్లు జిల్లా అధికారులు తెలిపారు. మోరేలో జరిగిన ఆకస్మిక దాడిలో 5వ ఇండియా రిజర్వ్ బెటాలియన్‌కు చెందిన ఓ రైఫిల్ మ్యాన్ జి.పొంఖమ్‌లుంగ్‌కి గాయాలయ్యాయని మణిపూర్ పోలీస్ అధికారి ఒకరు తెలిపారు. గాయపడిన కమాండోను అస్సాం రైఫిల్స్ క్యాంపుకు తరలించామని, మెరుగైన చికిత్స కోసం ఇంఫాల్‌లోని ఆస్పత్రిలో చేర్చినట్లు తెలిపారు. శనివారం అర్థరాత్రి తీవ్రవాదులు మోరేలోని పోలీస్ శిబిరాలపై గ్రెనేడ్‌లతో కాల్పులు జరిపారని ఆ అధికారి తెలిపారు.

SNEHA MACS
స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
SNEHA CLUB
(Regd. No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)
SNEHA GROUP OF ORGANISATIONS 23 YEARS CELEBRATIONS
BENEFITS
- Safe and confidential
- High rate of Interest On Deposits
- No Income Tax deduction on Interest Payment
- Financial growth to all
- Support Your Business
- Easy Sanction of loan to share holders
- Dividend paid to the Share holders (since 10 Years)

Schedule of Interest Rates on Fixed & R.D.Accounts

| Term | | General | Senior Citizens |
|---|---|---|---|
| 91 Days | - 179 Days | 8.25% | 8.75% |
| 180 Days | - 1 Year | 9.25% | 9.75% |
| 1Year | - 2 Years | 10.25% | 10.50% |
| 2 Years | - 3 Years | 10.50% | 10.75% |
| 3 Years | - 5 Years | 11.00% | 11.50% |
| Above 5 Years | | 12.00% | 12.50% |
| Saving Bank A/C | | 5.00% | 5.00% |
| Recurring deposit | | 6.00% | 6.50% |

Money Multiplier Scheme
Your valuable money is Double in 7 Years
Minimum 10,000/- and above
SPS
సంవత్సరానికి 11.00%వడ్డీ ఇవ్వబడును. మీ డిపాజిట్ పై లభించే వడ్డీ

| | |
|---|---|
| రూ. 1,00,000/- | రూ. 11,000/- |
| రూ. 5,00,000/- | రూ. 55.000/- |
| రూ. 10,00,000/- | రూ. 1,10,000/- |

*షరతులు వర్తిస్తాయి
ఆంధ్రప్రదేశ్ : విశాఖపట్నం : 0891-2791205,9246663046,7660027696 చింతలపూడి : 7660027675
తెలంగాణ : హైదరాబాద్ : 040-23233989, 7660027682 పొన్నూరు : 9618444604
ఆంధ్రప్రదేశ్ : డోర్.నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-530016
తెలంగాణ : డోర్.నెం. 6-29÷3,మూడవ అంతస్తు , దౌలత్‌ప్లాజ, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004.
E-mail:snehamacsltd@gmail.com

# బిసి మంత్రం కాపు తంత్రం



అమరావతి: ఏపీలో కులతంత్రవే ఇప్పుడు రాజకీయ మంత్రం. అందుకే, మరోసారి అధికారంలోకి రావాలని ఉవ్విళ్లూరుతున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆ దిశగా కొత్త వ్యూహాలను రచిస్తోంది. కీలకమైన కాపు, బీసీ సామాజిక వర్గాలే టార్గెట్‌గా ద్విముఖ వ్యూహంతో ముందుకొస్తోంది. అధికారంలోకి రాగానే కార్పొరేషన్ల ఏర్పాటుతో బీసీలను దువ్వే ప్రయత్నం చేసిన సీఎం జగన్ భారీ సంఖ్యలో నామినేటెడ్ పోస్టులను ఆ వర్గం నేతలకు కేటాయించారు. ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. టిక్కెట్ల కేటాయింపులోనూ బీసీలకు పెద్దపీట వేయాలని భావిస్తున్నారు వైసీపీ బాస్. ఆ దిశగా ఇప్పటికే ముమ్మరమైన కసరత్తు జరుగుతున్నట్టు తెలుస్తోంది. మరోవైపు ఏపీలో కీలకమైన సామాజికవర్గంగా ఉన్నకాపుల ఆదరణను మిస్సవకుండా ప్లాన్ చేస్తోంది వైసీపీ. అందులో భాగమే తాజాగా వేడి పుట్టిస్తున్న ముద్రగడ ఎపిసోడ్. కాపు ఉద్యమనేతగా ముద్రగడ పద్మనాభం చరిష్మాను వాడుకోవాలనుకుంటున్న అధికార పార్టీ ఆయనకు సముచిత స్థానం ఇవ్వడం ద్వారా ఆ వర్గానికి మరింత చేరువకావాలని చూస్తోంది. అందుకు తగ్గట్టే, మరికొన్ని రోజుల్లో ముద్రగడ వైసీపీ కండువా కప్పుకోబోతున్నారనే ప్రచారం ఊపందుకుంది. ఈ లెక్కన ముద్రగడ పొలిటికల్ రీ ఎంట్రీకి లైన్ క్లియర్ అయినట్టేనని తెలుస్తోంది. ఇదే సమయంలో వంగవీటి రాధాకు సైతం.. వెల్‌కమ్ అంటోంది వైసీపీ.

పద్మనాభం ఎన్నికలబరిలో ఉంటారా? లేదా? అనేవిషయమై ఏ క్షణంలోనైనా కీలక ప్రకటన వెలువడొచ్చన్న ప్రచారం జరుగుతున్నవేళ.. ఇప్పటికే కిర్లంపూడిలోని ముద్రగడ నివాసానికి అభిమానుల తాకిడి ఎక్కువైంది. అయితే ముద్రగడ, తన కుమారుడు చల్లారావుకు ఎమ్మెల్యే టిక్కెట్ ఆశిస్తున్నట్టు తెలుస్తోంది. బట్, ఏ నిర్ణయమైనా నాన్న చెప్పిందే ఫైనల్ అంటున్నాడు.. చల్లారావు సన్నాఫ్ ముద్రగడ పద్మనాభం. కాపు రిజర్వేషన్ల కోసం గత టీడీపీ ప్రభుత్వంతో ఢీ అంటే ఢీ అన్నట్టుగా పోరాడిన పద్మనాభం.. ఇప్పుడు వైసీపీలో చేరితే ఏపీ రాజకీయ సమీకరణాల్లో భారీ మార్పు ఖాయంగా కనిపిస్తోంది. టీడీపీతో-జనసేన కూటమికి కొంత ఇబ్బందిక పరిస్థితులూ ఎదురుకావొచ్చు. కాపులు తమకు మరో ప్రతినిధిగా భావిస్తున్న పవన్‌కు.. సొంత సామాజిక వర్గంతో పోరు తప్పకపోవచ్చు. ఎందుకంటే,ముద్రగడ, పవన్ కల్యాణ్ మధ్య.. కాపులు చీలిపోయే అవకాశం ఉంది. మరి, బీసీమంత్రం.. కాపు తంత్రంతో ముందుకొస్తున్న వైసీపీకి మున్ముందు ఎలాంటి ఫలితాలు ఎదురవుతాయన్నదే ఇప్పుడు ఆసక్తి రేపుతోంది.

## దైవ స్వరూపి ప్రార్థనా మందిరంలో నెహెమ్యా ఆధ్వ ర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు





కంచికచర్ల,జనవరి01(ప్రజాపాలనప్రతినిధి):కంచికచర్ల మండల పరిధిలోని మొగులూరు గ్రామంలో దైవ స్వరూపి ప్రార్థన మందిరంలో నూతన సంవత్సర వే డుకలు ఘనంగా నిర్వహించారు. దైవజనులు పాస్టర్ బంక నెహెమ్యా మాట్లాడుతూ. 2024 నూతన సంవ త్సరంలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సం తోషాలతో గడపాలని ప్రతి ఒక్కరు ఏసుక్రీస్తు మార్గం అనుసరించాలని బోధిస్తూ బైబిల్ గ్రంథంలో ఉన్న అ నేక మంది భక్తులను ఉదాహరణ చెబుతూ ఏసుక్రీస్తు లాంటి ఓపిక ప్రేమను కలిగి ఉండాలనీ అప్పుడే ఏ సు క్రీస్తు లోకానికి శాంతిని అనుగ్రహిస్తాడని ప్రతి ఒక్కరూ ఏసుక్రీస్తు అడుగుజాడల్లో నడవాలని తన ప్రసంగం లో తెలియజేశారు. ఈ సందర్భంగా మొగులూరు గ్రా మంలో దైవసరపి ప్రార్థన మందిరంలో 150 మంది సంఘ సభ్యులు సంఘ పెద్దలు ప్రార్థనలో పాల్గొని కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు నూతన సంవత్సర శుభాకాం క్షలు తెలియజేసుకున్నారు. ప్రతి ఒక్కరు కూడా దేవు ని యొక్క కృపకు పాత్రులు కావాలని నెహెమియా కో రారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు స్త్రీల మైత్రి స భ్యులు విద్యార్థులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ప్రతి ఒక్కరిని దేవుడు దీవించాలని ప్రతి ఒక్కరు దేవుని యొక్క ప్రేమను పంచుకోవాలని ఏసుక్రీస్తు ప్రేమను గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమం దేవునికి మ హిమకరంగా అందరికీ ఆశీర్వాదకరంగా జరిగింది భ క్తులందరికీ ఏసుక్రీస్తు నామములో హృదయ పూర్వక మైన వందనాలు తెలియజేశారు

## ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లకు నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలియజేసిన సర్పంచ్ వేల్పుల సునీత శ్రీని వాస్



కంచికచర్ల,జనవరి 01 (ప్రజా పాలనప్రతినిధి)నూతన సంవత్సర సందర్భంగా నందిగామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కంచికచర్ల సర్పంచ్ వేల్పుల సు నీత శ్రీనివాస్ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహ న్ ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ లను మర్యా దపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలి యజేశారు. కంచికచర్ల గ్రామ ప్రజలలో నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలు గు లు నింపాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ సంద ర్భం గా సర్పంచ్ వేల్పుల సునీత శ్రీనివాస్ మాట్లాడు తూ గతం తడిమిన అనుభవపాఠాలతో జాగ్రత్త ప డితే భరోసాతో భవి ష్యత్తులోకి అడుగేయవచ్చ న్నా రు. కాలం ఎంతో విలువై నదని..కాలం అనేది కొత్త గాయాలు చేసే అస్త్రమే కాదని.. పాత గాయాలు మా న్పే ఔషధం కూడా అని తెలిపా రు. నూతన సంవత్స రం ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరా రు. కొత్త సంవత్సరంలో ఎదురయ్యే సరికొత్త సవా ళ్ల ను తట్టుకొని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని సూ చించారు. ము ఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో ప్రజల్లోకి తీసు కు వెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. ము ఖ్యంగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎ మ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్రావు, ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ లు పనిచేస్తున్నారని తెలిపారు. నా లుగున్నరేళ్లలో నందిగామ నియోజకవర్గంలోని గ్రామా లలో ఎన్నో అభివృద్ధి పనులు పూర్తి చేసి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ప్రజల మన్ననలు పొందారన్నారు.

## బాలినేనికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన దారపనేని

కనిగిరి జనవరి 1 : ప్రకాశం జిల్లా సీనియర్ రాజకీయ నాయకులు మాజీ మంత్రివర్యులు, ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసులు రెడ్డి కి కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ సోమవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఆశలతో, కొత్త ఆశయాలతో, కొత్త ఆనందాలతో ఈ నూతన సంవత్సరం మీ జీవితాలలో వెలుగులు నింపాలని, రాజకీయంగా అభివృద్ధి చెందాలని మనసారా కోరుకుంటున్నానని బాలినేని కి దారపనేని తెలిపారు. ప్రకాశం జిల్లా రాజకీయాలలో తనదైన శైలిలో ప్రత్యేక ముద్ర వేసుకున్నారని, జిల్లా ప్రజల ఆదరాభిమానాలు పొందిన ఏకైక వ్యక్తి బాలినేని శ్రీనివాసులు రెడ్డి అని, భవిష్యత్తులో ఇంకా ఎన్నో ఉన్నతమైన పదవులను అధిరోహించాలని కోరుకుంటున్నారని దారపనేని పేర్కొన్నారు.

## రోటరీ నిరంతర సేవా కార్యక్రమాలు ప్రశంసనీయం

**రోటరీ ఆధ్వర్యంలో నూతన సంవత్సరవేడుకలు,అన్నదానం**



చీరాల, జనవరి 01, ప్రజాపాలన : రోటరీ నిరంతరం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని, వృద్ధాశ్రమ నిర్వాహకులు రోటరీ ప్రతినిధులను అభినందించారు. రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో, నిరంతరం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలలో భాగంగా, ఘ నంగా నూతన సంవత్సర వేడుకలు, కేక్ కటింగ్ కార్యక్రమం, అన్నదానం నిర్వహించారు. నూతన సంవత్సరం సందర్భంగా, జాగర్లమూడి లక్ష్మీ పద్మావతి మహిళా మండలి వృద్ధాశ్రమంలో, వృద్ధుల చేత న్యూ ఇయర్ కేక్ కట్ చేయించి, రోటరీ సభ్యులు అన్నదానం చేశారు. కార్యక్రమంలో రోటరీ ప్రతినిధులు మామిడాల శ్రీనివాసరావు, చీరాల కృష్ణమూర్తి, పోలుదాసు రామకృష్ణ పాల్గొన్నారు.

## టిడిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి యం.యం.కొండయ్య కు ఘన స్వాగతం

**చీరాల టిడిపి కార్యాలయం లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు**
**కాబోయే చీరాల ఎమ్మెల్యే కొండయ్య వర్ధిల్లాలి అంటూ నినాదాలు**



చీరాల, జనవరి 01, ప్రజాపాలన : తెలుగుదేశం పార్టీ చీరాల నియోజకవర్గ కార్యాలయం నందు, నూతన సంవత్సర వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. తొలుత టిడిపి చీరాల నియోజకవర్గ ఇంచార్జి యం.యం.కొండయ్యకు పూర్ణకుంభంతో, ఘనంగా స్వాగతం పలికి, కాబోయే చీరాల ఎమ్మెల్యే కొండయ్య వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ, వేదిక వరకు పూలు చల్లుతూ, నాయకులు తీసుకు వచ్చారు. అనం తరం చీరాల నియోజకవర్గ టిడిపి నాయకులు పెద్దసంఖ్యలో హాజరై, కొండయ్య కు శాలువాలు కప్పి, మర్యాద పూర్వకంగా సన్మానం చేసి, పుష్పగుచ్ఛాలు అందజేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఇంచార్జి కొండయ్య తనయుడు,టిడిపి యువ నేత యం.అమర్ నాథ్, నియోజక వర్గంలోని ముఖ్య నాయకులు గుద్దంటి చంద్రమౌళి, డేటా నాగేశ్వరరావు, సజ్జా వెంకటేశ్వరరావు, గజవల్లి శ్రీని వాసరావు, బొగ్గుల పార్థసారధి, గంజి పురుషోత్తం, కొమ్మనబోయిన రజిని, కర్పూరపు సుబ్బలక్ష్మి, నాసిక వీరభద్రయ్య, శ్రీరాం రమేష్, పోతు గంటి రామాంజనేయులు, గుర్రం వెంకటేశ్వర్లు, సిద్ది బుచ్చేశ్వరరావు, పృద్వి లలితమోహన్, పేరిసెట్ల బాలచంద్ర, గొర్ల రాము, చింతా రామ కృష్ణారావు, మద్దిన వెంకటేశ్వరరావు, పల్లగొర్ల బాలసుబ్రమణ్యం, కౌతరపు జనార్ధనరావు,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి షూటింగ్‌బాల్ పోటీలలో నాలుగోసారి విజేతగా నిలవటం గర్వంగా ఉంది: అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఐ.బాబూరావు



చీరాల, జనవరి 01, ప్రజాపాలన : డిసెంబర్ 30,31 తేదీలలో, ప్రకాశం జిల్లా పేర్నమిట్ట నందు నిర్వహించిన రాష్ట్ర స్థాయి అండర్ 17 షూటింగ్ బాల్ పోటీలలో, నాలుగోసారి విజేత గా నిలవటం గర్వంగా ఉందని, అంబేద్కర్ ఐడియాలజీ ఫోరమ్ చైర్మన్, చీరాల ప్రేమ హార్ట్ అండ్ డయాబెటిక్ హాస్పిటల్ అధినేత,షూటింగ్ బాల్ అసోసియేషన్ బాపట్ల జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఐ.బాబూరావు ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్రం నుండి బాల బాలికలు 17జిల్లాలు పాల్గొనగా, బాలుర విభాగంలో బాపట్ల జిల్లా జట్టు, విజయనగరం జిల్లా జట్టు పై, 2-0 తేడాతో విజయం సాధించి, మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా చీరాల ప్రేమ హాస్పటల్ నందు, జరిగిన అభినందన సభలో, క్రీడా కారులను అభినందించి, షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షునిగా బాధ్యత తీసుకున్నప్పటి నుండి, ఇది నాలుగో విజయమని, సంతోషాన్ని వ్యక్తం చేశారు. గెలుపొందిన విద్యార్థులైన ఎస్.అనిల్ కుమార్, జీ. వినయ్, వై.రాజ్ కుమార్, కె. కార్తీక్, పిల్లి. రోహిత్ కుమార్, డి.ధీరజ్ కుమార్, సిహెచ్.వీర రాఘవ, మహమ్మద్.అలీఫ్ లను, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పవని.భాను చంద్రమూర్తి, కార్యదర్శి పిల్లి.సురేంద్ర, కోచ్ ఆర్.లక్ష్మీబాయి, పీ.ఈ.టి.గుండె రత్నకుమార్, కమిటీ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## కొత్త ఏడాది పర్చూరు టిడిపిలో కొంగ్రొత్త సంబరం

**ఎమ్మెల్యే ఏలూరి న్యూ సాంగ్ ఆవిష్కరణ**
**నూతనసంవత్సర సందర్భంగా కేక్ కట్ చేసిన నేతలు**



పర్చూరు, జనవరి 01, ప్రజాపాలన : పర్చూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, నూతన సంవత్సరం సందర్భంగా, సోమవారం తెలుగు దేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కొత్త పాటను, టిడిపి నేతలు ఆవిష్కరించారు. ఎమ్మెల్యే ఏలూరి నియోజక వర్గంలో చేసిన పాదయాత్ర, అభివృద్ధి తీరుతెన్నులను వివరిస్తూ, ప్రముఖ గాయకుడు నల్గొండ గద్దర్ ఈ పాటను ఆలపించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య, ఈ పాట లాంచింగ్ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా అభివృద్ధి ప్రదాత, పర్చూరు నియోజక వర్గ రూపురేఖలు మార్చిన, ఎమ్మెల్యే ఏలూరి గెలుపు కోసం, ప్రతి ఒక్కరు పని చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. కార్యక్రమంలో పర్చూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు షేక్ షంషుద్దీన్, యద్దనపూడి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రంగయ్య చౌదరి, మానం హరిబాబు, కోడూరి బ్రహ్మాచారి, మక్కెన శేఖర్ బాబు, అగ్ని గుండాల కృష్ణ, సునీత, కొల్లా శ్రీరామ్ ప్రసాద్, మల్లాది సురేష్, కొడగంటి శివ, గోరంట్ల రామకృష్ణ, అప్పలనేని వెంకట్, చెరుకూరి చెంప య్య, కనుగంటి సాంబయ్య, లక్ష్మి, శ్రీహరి, సతీష్, రమణ, గద్దె చిన్న, షేక్ హుస్సేన్, మామిడిపాక హరి, దాసి కిరణ్, లక్కి పోగు సుమన్, గద్దె మోజేష్, సమీరు, గౌస్, షేక్ బషీర్, గౌస్ బాషా, ఖాజావలి, తమ్మలూరి శివ, వేణు, రావి శ్రీను, కె.జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకులకేమో నూతన సంవత్సర వేడుకలు- మాకేమో ఆకలి కేకలా..?



బద్వేల్ ప్రజా పాలన ప్రతినిధి:01వ తేది సోమవారం నాడు అంగన్వాడి వర్కర్లు, మినీ అంగన్వాడీలు, హెల్పర్ల సమస్యలు పరిష్కరించాలని నిర్వహిస్తున్న రాష్ట్ర వ్యాప్త సమ్మె 21వ రోజు లో భాగంగా స్థానిక సమగ్ర శిశు అభివృద్ధి అధికారిని (సిడిపిఓ) కార్యాలయం వద్ద అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ (సిఐటియు) బద్వేల్ ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో ఒంటి కాలిపై నిలబడి నిరసన తెలియజేశారు. 21 రోజు సమ్మెకు తెలుగుదేశం మహిళ విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఝాన్సీ, మున్సిపాలిటీ నాయకురాలు ఆదిలక్ష్మి,13వ వార్డు టిడిపి కౌన్సిలర్ షేక్ మహమ్మద్ హసన్,34వ వార్డు కౌన్సిలర్, టిడిపి మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ మిత్తి కాయల సునీత లు పాల్గొని తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. లిసందర్భంగా వారు సంయుక్తంగా మాట్లాడుతూ....ఇప్పటికే రెండుసార్లు మంత్రులు అంగన్వాడీల సమస్యలపై చర్చించి కూడా ముఖ్యమంత్రితో ఇంతవరకు మాట్లాడలేదంటూ కాలయాపన చేస్తూ అంగన్వాడీ కార్యకర్తలను ఆందోళన బాట పట్టించింది ప్రభుత్వమే! వారి సమ్మెను అణచి వేసేందుకు అంగన్వాడీ కేంద్రాల తాళాలను బద్దలు కొట్టించింది. గ్రామంలో ఉన్న సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, ఆర్పీలు, డ్వాక గ్రూపు మహిళల ద్వారా అంగన్వాడీ కేంద్రాలను నడిపే దానికి పురమాయించింది. ఆయినా న్యాయమైన అంగన్వాడీ కార్యకర్తల కోర్కెలకు వారందరూ మద్దతు ఇస్తున్నారు. వివిధ తరగతుల ప్రజలు మద్దతు ఫలితంగా ఎమ్మెల్యేలు అంగన్వాడి సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రితో మాట్లాడుతామని అంగన్వాడీ కార్యకర్తలకు తెలియజేస్తున్నారు. చివరకు ఫుడ్ కమిషన్ చైర్మన్ కూడా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా అంగన్వాడీ కార్యకర్తల జీతాలు పెంచాలని, మినీ అంగన్వాడీ సెంటర్లను ప్రధాన సెంటర్లుగా మార్చాలని చెప్పవలసి వచ్చింది. అంగన్వాడీ ల సమస్యల పట్ల సర్వత్రా సానుకూలత ఉన్నా ముఖ్యమంత్రి కి సమస్యను పరిష్కరించడం చేతకావడం లేదు. బలవంతంగా నిర్బంధముతో అణిచివేయడానికి పూనుకోవడం శోచనీయం. ఇప్పటికైనా సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి గారు పూనుకోవాలి. అనవసర ఆర్భాట ఖర్చులను, అధిక రేట్లు పెట్టి కొనుగోళ్ళను,ఆప్త మిత్రులకు ఆస్తులు కట్ట పెట్టడాన్ని మానుకుంటే అంగన్వాడీలు అడిగిన వేతనం కంటే అదనంగా వేతనం చెల్లించవచ్చు. ఇప్పటికైనా సమస్యను పరిష్కరించాలని మహిళల ఆగ్రహానికి గురికావద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం గోపవరం మండల నాయకులు పొదిలి కదిరయ్య, ఐద్వా మహిళా సంఘం పట్టణ అధ్యక్షురాలు గంప అనంతమ్మ, నాయకురాళ్లు మోక్షమ్మ, బాలమ్మ,నాగమ్మ, సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు, నాయకులు రాజగోపాల్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చిన్ని, పట్టణ అధ్యక్షుడు ఎస్.ఎం షరీఫ్,నాయకులు సురేంద్ర, పెద్ద ఎత్తున అంగన్వాడి వర్కర్లు, మినీ అంగన్వాడీలు, హెల్పర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లకు నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలియజేసిన జడ్పిటిసి సర్పంచ్





కంచికచర్ల,జనవరి 01 (ప్రజా పాలనప్రతినిధి)నూతన సంవత్సర సందర్భంగా నందిగామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వీరులపాడు జడ్పిటిసి అమర్ల పూడి కీర్తి సౌజన్య మైనార్టీ కార్పొరేషన్ మేనేజింగ్ డై రెక్టర్ అమర్లపూడి శేఖర్ పరిటాల సర్పంచ్ యద్దన పూడి ఆనంద జ్యోత్స్న యద్దనపూడి విజయ్ రావు ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్రావు, ఎమ్మె ల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ లను మర్యా దపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాం క్ష లు తెలి యజేశారు నందిగామ నియోజకవర్గం పరి టాల గ్రామ ప్రజలలో నూతన సంవత్సరం ప్రతి ఒక్క రి జీవితాల్లో వెలు గులు నింపాలని కోరుకుంటు న్న ట్లు తెలిపారు. ఈ సందర్భం గా సర్పంచ్ మాట్లాడు తూ గతం తడిమిన అనుభవపాఠాలతో జాగ్రత్త పడి తే భరోసాతో భవి ష్యత్తులోకి అడుగేయవచ్చ న్నారు. కాలం ఎంతో విలువై నదని..కాలం అనేది కొత్త గాయా లు చేసే అస్త్రమే కాదనిపాత గాయాలు మాన్పే ఔష ధం కూడా అని తెలిపారు. నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు. కొత్త సంవత్సరంలో ఎదురయ్యే సరికొత్త సవాళ్లను తట్టు కొని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని సూచిం చా రు. ము ఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవే శపెట్టి సమర్థవంతంగా అమలు చేస్తున్న ప్రభుత్వ సం క్షేమ పథకాలను పూర్తిస్థాయిలో ప్రజల్లోకి తీసుకువెల్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామ న్నారు. ముఖ్యంగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్రావు, ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ లు పనిచేస్తున్నారని తెలిపారు. నా లుగున్న రేళ్లలో నందిగామ నియోజకవర్గంలోని గ్రామాలలో ఎన్నో అభివృద్ధి పనులు పూర్తి చేసి ఎమ్మెల్యే, ఎమ్మె ల్సీ ప్రజల మన్ననలు పొందారన్నారు.

## రైతులకు కార్మకులకు మేలు జరగాలి: మాజీ మున్సిపల్ చైర్మన్ నుగలాపు



గుడివాడ స్థానిక ఆటోనగర్‌లోని శ్రీశ్రీనివాస ఆటో ఇంజనీరింగ్ వర్క్స్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన నూతన సంవత్సర వేడుకలను మున్సిపల్ మాజీ ఛైర్మన్ నుగలాపు వెంకటేశ్వరరావు, శ్రీనివాసా ఇండస్ట్రీ డైరెక్టర్ నుగలాపు సురేష్‌బాబులు ఘనంగా నిర్వహించారు. కార్మికుల సమక్షంలో 2024 నూతన సంవత్సర కేక్‌ను నుగాలాపు కట్‌చేసి శుభకాంక్షలు తెలిపారు. అనతరం పలువురు నుగాలాపు సత్కరించారు. ఈ సందర్భంగా నుగాలాపు మాట్లాడుతూ ఈ ఏడాది కూడ రైతులకు, కార్మకులకు కర్షకులకు శుభాం కలగలని అన్నారు. కార్యక్రమంలో నుగలాపు సేవా సమితి సభ్యులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరంలో అందరికి శుభం కలగాలి - మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి నాని



గుడివాడ : నూతన సంవత్సరంలో నియోజకవరన్గ ప్రజలందరికి శుభం కలగాలని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) ఆకాంక్షించారు. సోమవారం స్థానిక రాజేంద్రనగర్‌లోని మాజీ మంత్రి, ఎమ్మెల్యే నాని స్వగృహంలో ఎమ్మెల్యేకు వివిధ శాఖల అధికారులు, పార్టీ నాయకులు స్వఛంద సేవ సంస్థల చెందిన పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, మునిసిపల్, రెవెన్యూ అధికారులు, వైకాపా నాయకులు తదితరులు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్‌కె వారియర్స్ అధ్వర్యంలో పేదలకు బిర్యాని పంపిణి



గుడివాడ : 2024 నూతన సంవత్సర వేడుకలను సోమవారం స్థానిక ఆర్‌డివో కార్యాలయం సమీపంలోని క్లబ్ వద్ద సామాజీకవేత్త డా॥ మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) అధ్వర్యంలో ఏర్పాటు చేసిన బిర్యాని భోజనలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆర్‌కె మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రతి పేదవాడు కనీసం కండుపు నిండ అహారం అయిన ఉండలనే ఉద్దేశంతో బిర్యాని అందజేయాడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు ఈ ఏడాది సుంఖసంతోషలతో ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో ఆర్‌కె వారియర్స్ షేక్ మీరషరీఫ్, నూనే అయ్యప్ప, దివిలి సురేష్, మట్టా జగదీష్, గంటా అంజి, నాగసాయి, చరణ్‌తేజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎపిఎన్‌జివోస్ 2024 క్యాలండర్‌ను అవిష్కరించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి నాని




గుడివాడ : స్థానిక రాజేంద్రనగర్‌లోని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు స్వగృహంలో ఎపిఎన్‌జివోస్ అసోసియేషన్ 2024 క్యాలండర్‌ను సోమవారం అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ తాలుక యూనిట్ అధ్యక్షా, కార్యదర్శులు షేక్ ఫరిద్‌బాషా, గోగులమూడి రాజేంద్రప్రసాద్, సభ్యులు సోమశేఖర్, మహేష్, శ్రీనివాస్, కిరణ్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## బోమ్ములూరు వద్ద రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

గుడివాడ : గుడివాడ రూరల్ మండలం బొమ్ములూరు వద్ద రోడ్డు ప్రమాదం యువకుడు మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివారాల ప్రకారం గుడ్లవల్లేర్ మండలంలోని కుచికాయలపూడికి చెందిన దొండపాటి అరవింద్‌గా యువకుడిని గుర్తించినట్లు బైక్ అదుపుతప్పి ప్రమాదం చేటుచేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దార్యాప్తు చేస్తునట్లు తెలిపారు.

# న్యూ ఇయర్ వేడుకల్లో విషాదం

నూజివీడు, జనవరి 01, ప్రజాపాలన ప్రతినిధి: నూతన సంవత్సర వేడుకలకు వచ్చిన యువకులలో ఇద్దరు మృతి చెందిన సంఘటనతో గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. నూజివీడు నియోజకవర్గంలోని ఆగిరిపల్లి మండలం కనసానపల్లిలో స్నేహితుని బంధువుల ఇంటికి వచ్చిన ముగ్గురు యువకులు ఓకే బైకుపై వేగంగా వెళుతూ ద్విచక్ర వాహనంతో సహా బావిలో పడ్డారు. ఈ సంఘటనలో విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామానికి చెందిన శెట్టి సాయికుమార్(24), విజయవాడ మొగల్రాజపురానికి చెందిన తలశిల కృష్ణ చైతన్య(24) మృతి చెందగా కనసానపల్లి గ్రామానికి చెందిన నున్న రాకేష్(25) తీవ్ర గాయాలు కావడంతో విజయవాడలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన ఇద్దరిలో ఒక మృతదేహం వెలికి తీశారు, మరో మృతదేహం, బైక్ కోసం బావిలోని నీటిని బయటకు తోడుతున్నారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. మృతుల బంధువులు బోరున విలపిస్తున్నారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసు సిబ్బంది మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించనున్నారు. ఆగిరిపల్లి ఎస్సై నంబూరి చంటిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సంఘటన సమయంలో పక్క చేలో ఉన్న గ్రామ సర్పంచి అమ్మిశెట్టి సంజీవరావు భావి వద్దకు చేరుకొని రాకేష్ ను రక్షించారు. న్యూ ఇయర్ వేడుకలకు వచ్చి మృతి చెందడంతో గ్రామంలో విషాదం: నున్న రాకేష్ తన తాత గ్రామమైన ఆగిరిపల్లి మండలం కనసానపల్లి గ్రామానికి వచ్చి న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ లో పాల్గొనాలని స్నేహితులకు ఆహ్వానం పంపాడు. విజయవాడ మొగల్రాజపురానికి చెందిన తలసిల కృష్ణ చైతన్య, విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామానికి చెందిన శెట్టి సాయికుమార్ లు ఆదివారం సాయంత్రం గ్రామానికి వచ్చినట్లు స్థానికులు తెలిపారు. గ్రామంలోని మామిడి తోటలో న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ చేసుకొని కృష్ణ చైతన్య, సాయికుమార్, రాకేష్ లు ముగ్గురు కలిసి బుల్లెట్ పై ఇళ్ళకు వెళుతుండగా అదుపుతప్పి పాడుపడిన నేల బావిలో బైకుతో సహా పడిపోయారు. సమీపంలో వ్యవసాయ పనులు నిర్వహిస్తున్న గ్రామ సర్పంచ్ సంజీవరావు రాకేష్ ను చాకచక్యంగా కాపాడి విజయవాడలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో కృష్ణ చైతన్య, సాయికుమార్ అక్కడికక్కడే మృతి చెందడం ఎంతో విషాదాన్ని నింపింది. న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ చివరికి విషాదంగా మిగలడం ఎంతో బాధ కలిగిస్తుందని గ్రామస్తులు వాపోతున్నారు. సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించిన ఎస్సై నంబూరి చంటిబాబు అనుమానాస్పద మృతి గా కేసును నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## జై శ్రీరామ్ నామస్మరణ తో మార్మోగిన ఆరికెరేవుల ఇంటింటికి అయోధ్య రాముని అక్షింతలు వితరణ



ప్రజాపాలన ప్రతినిధికొవ్వూరు: తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మండలం లోని అరికిరేవుల గ్రామంలో అయోధ్య లోఈ నెల 22న శ్రీ రామ మందిరం ప్రారంభం సందర్భంగా దేశంలోని ప్రతి గ్రామంలో శ్రీ రామ చంద్రునికి వేద పండితుల చే ప్రత్యేకంగా పూజలు జరిపిన అక్షింతలు ప్రతి గ్రామంలో ప్రతి గడపకు అందించాలనే దృఢ సంకల్పంతో ప్రతి గడపకు అక్షింతలు వితరణ కార్యక్రమం ఆరికేరేవులలో శ్రీ రామ భక్తుల ఆధ్వర్యంలో మొదలైంది,గ్రామ పంచాయతీ సర్పంచ్ మట్టా శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో ఈ నెల అయోధ్య లో తరతరాలకి గుర్తుండిపోయే ఆ శ్రీ రామ మందిర ప్రారంభోత్సవం ఎంతో ఘనంగా జరుగుతుంది అని ,మన ప్రధాని నరేంద్ర మోడీ ఒక చారిత్రక ఘట్టాన్ని ఆవిష్కరించబోతున్నారు దేశప్రజలందరు సుభిక్షంగా ఉండాలనే సంకల్పంతో రామ మందిరం నిర్మాణం చేపట్టారు అని అన్నారు, శ్రీ శ్రీరామ భక్తులు మాట్లాడుతూ ప్రతి ఇంటికి పంచి పెట్టే అక్షింతలను పూజామందిరం లో 22 వరకూ ఉంచి,22 న రామ మందిరం ప్రారంభం తరువాత ఇంటి ముందు ఐదు దీపాలు వెలిగించి పూజ చేసి అక్షింతలు నెత్తిన జల్లుకోవాలని తెలిపారు ఈ అక్షింతలు వితరణ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మట్టా శ్రీనివాస్,రాంబాల వెంకట రమణ,మట్టా వీరబాబు,రాంబాల లక్ష్మణరావు,మట్టా రామకృష్ణ,మట్టా రమేష్,కట్టా నాగరాజు, కాకుల దుర్గారావు,శ్రీ వేంకటేశ్వర ఆలయ కమిటి సబ్యులు,గీతా పారాయణ సభ్యులు, శ్రీ రామ భక్తులు, గ్రామపెద్దలు,మహిళా భక్తులు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డాక్టర్ రాజ్యలక్ష్మికి శుభాకాంక్షల వెల్లువ



నరసాపురం, జనవరి 1 (ప్రజాపాలన ప్రతినిధి) :నూతన సంవత్సర సందర్భంగా రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మికి పలువురు రాజకీయ పట్టణ ప్రముఖులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం రాయపేటలోని డాక్టర్ రాజ్యలక్ష్మి నివాసంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, చిరు పవన్ యూత్ సభ్యులు, వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు డాక్టర్ రాజలక్ష్మికి పుష్పగుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి డాక్టర్ రాజ్యలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరికీ మేలు జరగాలని ప్రతి ఒక్కరి కుటుంబాలలో వెలుగులు నింపాలని ఆమె ఆకాంక్షించారు.

## నూతన సంవత్సరంలో అందరికి శుభం కలగాలి: ఫాదర్ మైఖేల్



గుడివాడ : 2024నూతన సంవత్సరం ప్రజలందరికీ శుభం కలగాలని భగవంతుడైన ఆ ఏసుప్రభువు చల్లని చూపు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఫాదర్ గుజ్జుల మైఖేల్, లూయిస్‌రాజులు అన్నారు. ఆదివారం అర్ధరాత్రి నుండే ఆర్‌సియం చర్చిలలో క్రైస్తవ విశ్వాసులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. స్థానిక ఏలూరు రోడ్‌లోని మౌంట్ కార్మెల్ ఆర్‌సిఎం దేవాలయం, కోతిబొమ్మ సెంటర్‌లోని అవిలాపురి చిన్న తేరాజమ్మ ఆర్.సి.ఎం.-2 దేవాలయంలో జరిగిన నూతన సంరత్సర వేడుకల్లో క్రైస్తవ విశ్వాసులతో మతాలకు అతీతంగా వేలాది మంది ప్రజానీకం పాల్గొన్నారు. రాత్రి 12 గంటల సమయంలో స్థానిక ఏలూరురోడ్డులోని ఆర్‌సిఎం చర్చిలో ఫాదర్లు గుజ్జుల మైఖేల్, చింతా రాకేష్, జాన్‌హరిష్‌లు, గుడ్‌మన్‌పేట విచారగురువు ఫాదర్లు తోట సునీల్, మందపాటి లూయిస్ రాజులు మాట్లాడుతూ గత సంవత్సరంలో అనేక సంఘటనలు చోటుచేసుకుని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవ్వటం విచారకరమన్నారు. నూతన సంవత్సరంలో ప్రజలకు సుఖశాంతులు కలగాలన్నారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా క్యాథలికులు ప్రపంచ శాంతి కొరకు, ఏసు నామకరణ దినోత్సవాన్ని, మరియ తల్లి మాతృత్వ పండుగను జరుపుకోవటం ఆనందదాయకమన్నారు. క్రీస్తు పుట్టుక, పేరు పెట్టిన దినము నుండి నూతన శకము ప్రారంభమయ్యిందని, ఆనాటి నుండి ప్రపంచ వ్యాప్తంగా క్రీస్తు శకాన్ని లెక్కించటం జరుగుతుందని నేడు మనం 2024లోకి అడుగుపెట్టామన్నారు. క్రీస్తు బోధనలు ప్రత్యేకంగా శాంతి, సమాధానాల కోసమేనన్నారు. నీవలే నీ పొరుగువారిని ప్రేమించాలని క్రీస్తు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలన్నారు. తమకు ఉన్నదానిలో నుండి కొంత పేదలకు సహాయంగా అందిస్తే అది దేవునికి ప్రీతికరమైన విషయమన్నారు. ఈ ఏడాది ప్రతి ఒక్క కుటుంబంలో శాంతి, సమాధానాలు క్రీస్తు అందరికి అందించాలని ప్రత్యేక దివ్య పూజా బలిని సమర్పించారు. అనంతరం కౌన్సిల్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర కేక్‌ను కట్ చేసారు. వేడుకలను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన సంగీత విభావరి పలువురును ఆకట్టుకుంది. తొలుత రాత్రి 10 గంటల నుండి 12 గంటల వరకు ఫాదర్ మైఖేల్ ఘుంటారాధన నిర్వహించి భక్తుల వద్దకు దివ్యమందసంను తీసుకువెళ్ళారు. ఈ కార్యక్రమలో కౌన్సిల్ అధ్యక్షులు ఏలేటి విలియం జోషి, బేజం సువర్ణరాజు, సభ్యులు సెబాస్టియన్, ఆంతోని, క్రీస్తురాజు, భాస్కర్, వి.జీవరత్నం, విచారణపరిధిలోని సిస్టర్స్, ఉపదేశకులు,చిన్నారులు, వందలాది మంది భక్తులు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## బండారు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



నరసాపురం, జనవరి 1 (ప్రజాపాలన ప్రతినిధి) : నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం నరసాపురం మాజీ శాసనసభ్యుడు బండారు మాధవనాయుడు కార్యా లయంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, వివిధ పార్టీ కుటుంబ సభ్యులు, వివిధ సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు, పట్టణ ప్రముఖులు మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు ను కలిసి పుష్పగుచ్చాలు అందజేసే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## పొత్తూరి నివాసంలో నూతన సంవత్సర వేడుకలు



నరసాపురం, జనవరి 1 (ప్రజాపాలన ప్రతినిధి) :నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు నివాసంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేకును పుత్తూరు రామరాజు కట్ చేసి పార్టీ నాయకులకు తినిపించారు. వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నియోజవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఈ వేడుకలలో పాల్గొని పొత్తూరి రామరాజుకు పుష్పగుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయ కులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నూతన సంవత్స ర వేడుకలు



నందిగామ జనవరి 1 ప్రజా పాలన ప్రతినిధి పట్టణం లో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో నూతన సం వత్సర వేడుకలు తెదేపా అభిమానులు కార్యకర్తలు శ్రేయోభిలాషుల మధ్య ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా సౌమ్య కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరాన్ని అందరూ ఆనందంగా సం తోషంగా గడపాలని వారి వారి కుటుంబాలలో నూ త న ఉద్దేశం నూతన వరవడిఉండాలని ఆ దేవుడు ప్రజ ల జీవితాలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆమె ఈ సందర్భంగా కోరుకున్నారు ఈ కార్యక్రమంలో పలువు రు తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు కా ర్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ సంతోషంగా ఉండాలి: వెనిగండ్ల రాము



గుడివాడ : స్థానిక బైపాస్ రోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి వెనిగండ్ల రాము కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త సం॥వరములో ప్రజలందరూ సంతోషంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా తెలుగు యువత గజమాలతో వెనిగండ్లని సత్కరించారు. పలువురు పట్టణ ప్రముఖులు, పార్టీ నాయకులు పుష్పగుచ్ఛాలు, పూలమాలలతో వెనిగండ్లకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణా, రూరల్ మండలల అధ్యక్షులు దింట్యాల రాంబాబు,వాసే మురళి, మాజీ కౌన్సిలర్లు వసంతవాడ దుర్గరావు, పోట్లూరి వెంకట కృష్ణారావు, శొంఠి రామకృష్ణ, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 02, జనవరి 2024

# సాంస్కృతిక యోధుడు మాష్టార్జీ

తెలుగు నేలలో ఆధునిక దళిత సాహితీ యుగానికి ప్రారంభ గీతం పాడింది మాష్టార్జీ. కారంచేడు ఉద్యమంలో ఆయన పాడిన 'అందుకో దండాలు బాబా అంబేద్కరా..' అన్న పాట అన్ని వేదికల మీద మార్మోగింది. 'ఎందరో పుట్టారు మహనీయులు' అని ఆయన ఆలపించిన పాటలో కరుణ, ఆర్ద్రత ఉన్నాయి.మాష్టార్జీకి దళితుల వ్యక్తిత్వం గురించి ఒక లోతైన తపన ఉన్నది. దళితుల జీవితం, వ్యక్తిత్వంతో పాటు సాహిత్యం కూడా నిర్లక్ష్యానికి గురైందని, దాన్ని ప్రముఖ స్థానంలో నిలబెట్టాలనే పని మీద ఉంటారాయన. ఆ పనిని అర్థం చేసుకోవడం అందరికీ కష్టం. మాష్టార్జీది జానపద సంస్కృతి. ఆయన పాట, మాట జీవితాల నుంచి అందుకున్నవే. ఆయనకు జానపద సంస్కృతి అంటే దళిత సంస్కృతే.దళిత సాహిత్యం ఆగిపోయిందని, వ్యక్తిగత ప్రతిష్ట కోసమే కొందరు రాస్తున్నారని పలువురు సంప్రదాయ సాహిత్యవాదులు ముద్ర వేయాలని చూస్తున్నారు. దళితులు నాలుగు పుస్తకాలు వేస్తే కెరీరిజం అవుతుంది. పెద్దపెద్ద వాదాలు చెప్పి తమ కులం పెద్దల ద్వారా అవార్డులు తెప్పించుకునేవారు, ప్రజాకవులని ప్రచారం పొందుతున్నారు. సంప్రదాయవాదులు తమ మాటల్లో పుట్టుకను దాటుతున్నారు గానీ, తమ చూపుల్లో, ఆలోచనల్లో తమ పుట్టుకను దాటలేకపోతున్నారు. శూద్ర సంప్రదాయ వాదులైతే.. కులం ముళ్ల కంచెలో ఇరుక్కొని మరీ మాట్లాడుతున్నారు. వారిది కుల సంప్రదాయ వాదం. దళిత సాహిత్యకారులను, కళాకారులను, కవులను, నాయకులను ప్రజాదరణ పొందకుండా చేయాలని వారు నిరంతరం అన్వేషిస్తుంటారు. కానీ, ఈ యుగం దళితయుగం. తత్వశాస్త్రం, కవిత్వం, కథ, నవల, పాట, విశ్లేషణ, విమర్శ, బోధ, సంభాషణ, సమన్వయం, సాధికారికత, సాదృశ్యత అన్నీ దళితవాద మూలాల నుంచే జరుగుతున్నాయి. చార్వాకులు ఇంకా ఎందరో తాత్వికులు దళితవాదానికి నేపథ్యంగా ఉన్నారు. అగ్రకులాలు ఏ వాదం సృష్టించుకున్నా వారి నేపథ్య పరిధి చిన్నది. మనం సంప్రదాయవాదాన్ని ఈ దిశ నుంచే ఎవరిలోనైనా గుర్తించాల్సి ఉంటుంది. మాష్టార్జీకి లోతైన అభివ్యక్తి ఉంది. స్త్రీతత్వ గీతాలు ఆయన రచనా క్రమానికి సజీవతను చేకూరుస్తున్నాయి. 'జీవులకు ఆదిగురువు అమ్మరా' అని ఆయన పాడిన తత్వగీతాలలో మాతృస్వామ్య సంస్కృతి పునాదులున్నాయి. ఆయన పాటలో తత్వగీతి లయ ఉన్నది. అమ్మ సమాజానికి మూలం. అమ్మ సంస్కృతికి మూలం. అమ్మ ఒక గణవ్యవస్థ అనే చారిత్రక అవగాహనతో మాష్టార్జీలో పోతులూరి వీరబ్రహ్మం గీతాల తత్వబాణి ధ్వనిస్తుంది. సమాజ పరిణామ క్రమంలో పూర్వకాలాంశాలను పునర్జీవనం చేసే చోదక శక్తులు ఉపయుక్తమవుతాయి. అటువంటివారే మాష్టార్జీ. మాష్టార్జీ తన పాటలలో పితృస్వామ్య వ్యవస్థ మీద ఎలుగెత్తారు. రాత కంటే కూడా కూత పురాతనమైనదని, ప్రాచీనమైనదని, పరివ్యాప్తమైనదని ఆయన నినదించారు. సంప్రదాయ సాహిత్య భావజాలం మౌఖిక జాతులకు అనుకరణే అని ఆయన చాటిచెప్పారు. అందుకే ఆయన పాట ఒక బాధ అయింది. ఒక వేదనను, ఒక ఘర్షణను ఆయన తన పాత్రలతో చెప్పించారు. తాను పాడేటప్పుడు, ఆడేటప్పుడు మాష్టార్జీగా కాక పాత్ర నుంచి పాడగలగడమే ఆయనలోని మూలతత్వం. కళా మౌఖిక సాహితీ దృశ్యాన్ని వీరి కండ్ల నుంచి సాత్విక వాచిక, అభినయాల నుంచి చూపించే పద్ధతి దళిత సంస్కృతికి ప్రతీక. వీరి నొసలులోని ముడి ఆగ్రహానికి చిహ్నం. వీరి మునివేలు అంబేద్కర్‌లోని ప్రశ్నను తలపిస్తుంది. అందుకే మాష్టార్జీది అంబేద్కర్ వాద ముద్ర. ఈ యుగ సాంస్కృతిక కళా ఉద్యమానికి గద్దర్, మాష్టార్జీ రెండు కండ్లలాంటివారు అంటారు పెక్కురు. నేను వారితో ఏకీభవిస్తాను. వారి సామాజిక పునాది వారికలా నిండుతనాన్ని కల్పించింది. సముద్రం ఘోషిస్తున్నట్టు, నది ప్రవహిస్తున్నట్టు వారిరువురు ఈ యుగాన్ని ముంచెత్తారు. సమకాలీనుల ఈర్ష్యకందనంత ఎత్తుకు ఎదగడం వారిలోని గొప్పతనం. స్నేహం వారి ఆయువు. దళిత వచన కవిత్వంలో కూడా ఎండ్లూరి, మద్దూరి, సతీష్ చందర్, శిఖామణి, పైడి తెరేష్‌బాబు వంటి వారి స్థాయిలో ఎందుకు ఇతర కవులు రాయలేకపోతున్నారు. వీరు జాలి దయల నుంచి గాక ఆత్మాభిమానాల నుంచి మాట్లాడుతున్నారు. వీరు వచనంలో రాయకముందే గద్దర్, మాష్టార్జీ పాటల్లోకి తెచ్చారు. తత్వశాస్త్ర భాగంలో బీఎస్ రాములు, కంచె ఐలయ్య, కేవస్ చలం గొంతులు తాత్విక సృజనాత్మకతను ముందుకుతెచ్చాయి. వారి నిబద్ధత దీనికి మూలం. అందుకే వారు ప్రపంచవ్యాప్తం అవుతున్నారు. సంప్రదాయ రచయితలు ఎదగలేనంత ఎత్తుకు ఎదిగారు. నవల, కథా ప్రక్రియలో కాలువ మల్లయ్య, కళ్యాణ్‌రావు శక్తిమంతమైన అల్లిక రచయితలు. ఎందుకు ఇతరులు వీరిని అందుకోలేకపోతున్నారు. వారి వారి జీవితం నుంచి, అనుభవం నుంచి మాట్లాడటమే కారణం. ఎవరో అన్నట్టు దళిత సాహిత్యయుగం ముగియలేదు. దానివెనుక దళిత ఉద్యమం ఉన్నది. అది శక్తిమంతమైనది. ఒకసారి అది ఉద్యమరూపంలో ఉండవచ్చు లేక ప్రచార రూపంలో ఉండవచ్చు, మరోసారి నిర్మాణ రూపంలో ఉండవచ్చు. ఏ రూపంలో ఉన్నా ఆకలి, అవమానం ఉన్నంతకాలం దళిత ఉద్యమం సజీవంగానే ఉంటుంది. అగ్రకుల మేధావులకు కనిపించి దాని ఉనికి చాటుకోవాల్సిన అవసరం లేదు. నిజానికి మాష్టార్జీ దళిత ఉద్యమానికి పతాక లాంటివారు. మాష్టార్జీ పాటలన్నీ కవిత్వాలే. ఆయన సావిత్రీబాయి పూలేపై రాసిన పాట స్త్రీల హృదయాలను కదిలించింది. సావిత్రి పూలే తల్లి నీకు దండాలే భారత బహుజన జాతుల బతుకున వెలుగును నిలిపావే విద్య వెలుగును నింపావే ?సావిత్రి? అణచివేతను ఆనందంగా అనుభవించేవారిని అజ్ఞానపుటడుగు నుంచి విద్య లేనివారిని ఉద్ధరించే ఉద్యమానికి పూనుకున్న జ్యోతిబాపూలేకు తోడు నీడగ సాకరించి కూడి పోరు నడిపినట్టి ?సావిత్రి? మాష్టార్జీ మాతృ హృదయుడు. తల్లి మీద ఆయన రాసిన పాటలో ఆకాశ నక్షత్రాలు వెలుగొందుతాయి. దళిత స్త్రీల గుండె చప్పుళ్లు వినిపించగల కలం ఆయనది. ఆయన పాటలో లయాత్మక విన్యాసం ఉంటుంది. శ్రమ జీవులకు చెమట చుక్కలకు నక్షత్రాలుగా చూపించగల కలం ఆయనది. ఆయన గొప్ప శిల్పి, చిత్రకారుడు. ఆయన కవిత్వంలో తెలుగు నుడికారాల సవ్వడి వినిపిస్తుంది. ఆయనది మృదు మధురగానం 'ఆడదనీ' అనే కవితలో ఆయన స్త్రీ జగతికి మూలం అని ఎలా డప్పు కొట్టి మరి చెప్తున్నారో చూడండి. 'సృష్టికి సృష్టి ఆడదని, ఆమెయే జగతికి మూలమని, తెలిసినవాళ్లే మనుషులని, తెలియనివారే పశువులని, జగతిన ఉన్న జనులకు తెలపాలియ్యాలో.. లియ్యాలో, ఉయ్యాలో ఉయ్యాలా ?సృష్టికి?డప్పులందుకొని దండోర ఈనాడెయ్యాలోఎయ్యాలా ఎయ్యాలా ?సృష్టికి?

**సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు**
**editor. prajapalana@gmail.com**
**మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన దినపత్రికలో ప్రచురించబడును**

# భీమా కోరేగావ్ మహర్ల ఆత్మగౌరవ పోరాటం

భారతదేశ అణగారిన వర్గాల పోరాట పటిమను అందరి హృదయాలకు చేరువ చేసిన సంఘటన భీమా కోరేగావ్ యుద్ధం. అంటరాని వర్గాలు అన్యాయానికి వ్యతిరేకంగా తమదైన నేపథ్యంతో మూల వాసులుగా ధైర్య సహసాలను ప్రదర్శించిన యుద్ధమిది. తాము మనుషులమేనని చాటిచెబుతూ మనిషికి దక్కవలసిన గౌరవంకోసం, హక్కులకోసం చేసిన ప్రయత్నంగా ఈ సంగ్రామాన్ని చెప్పుకోవచ్చు. ఈ పోరాట నిర్మాణం యొక్క ప్రాథమిక ఇతివృత్తం ఏమిటంటే, సామాజిక అణచివేతతో విసిగిపోయిన దళిత సమాజం, అంటరాని మహర్ సంఘం నాయకుడు సిద్ధనక్ తన ఆధ్వర్యంలోలోని సైనికులతో ఆంగ్ల సైన్యం దాడిని ఆపడానికి బ్రాహ్మణ పీష్వా ప్రభుత్వం తరపున పోరాడటానికి సిద్ధంగా ఉన్నాడు. అందుకు ప్రతిగా అతను తన సమాజం యొక్క స్వేచ్ఛను పొందాడు. తమ ప్రజల ఆత్మగౌరవాన్ని తిరిగి పొందడం గురించి మాట్లాడాడు. వారిని ఉద్యమం వైపుకు నడిపించాడు. సమాజంలో అంటరానితనాన్ని అంతం చేయడం ద్వారా, మనిషి యొక్క గౌరవాన్ని పెంపొందించబడాలన్న సందేశాన్ని అందించాడు. సమసమాజ నిర్మాణంతో పాటు సమాన హక్కుల సాధనే సిద్దనక్ మహర్ యొక్క డిమాండ్. ఇదే విషయం బాజీరావ్ పీష్వా ముందుంచాడు. ఆంగ్లేయుల సైనిక శక్తిని ఎదుర్కొనాలంటే గట్టి సైన్యమున్న మహార్ ల సాయం పీష్వాకు అవసరం. ఈ విషయం అతనికి తెలుసు. కానీ బాజీరావ్ పేష్వా సైన్యానికి నాయకుడైన బాబు గోఖలే అతనితో భుజం భుజం కలిపి నిలబడేందుకు అంగీకరించలేదు. అది సాధ్యం కాదని అతని సమాధానమిచ్చాడు.పీష్వా కూడా అదే అభిప్రాయం వ్యక్తం చేశాడు. అంటరాని ప్రజలైన మీకు ఎటువంటి గౌరవం ఇవ్వబడదు. మీరు నిమ్న కులానికి చెందినవారు, మీరు తక్కువగా ఉండవలసి ఉంటుంది, మీకు గౌరవం ఉండదు అన్నది పీష్వా ఆదేశం. పీష్వా నుండి వెలువడిన ఈ రకమైన ప్రకటన మహర్ సైనికుడు సిద్ధనాక్ చెవులకు చేరింది. వెంటనే వారి ఆత్మగౌరవం కోసం మహర్ కమ్యూనిటీకి చెందిన సైనికులు బ్రిటిష్ సైనికులతో సంభాషించి వెంటనే వారితో చేరారు. బ్రిటీష్ సైన్యానికి కమాండర్ అయిన కెప్టెన్ ఫ్రాన్సిస్ స్టాంటన్ తన సైన్యంతో పీష్వా రాజ్యం



మీద దాడికి వచ్చాడు.అప్పటికే బ్రిటీష్ వారి సేనలో మహర్ సైనికులు ఉన్నారు. తమ విషయంలో పీష్వా సమాధానం విన్న మహర్ సైనికులు అగ్గిమీద గుగ్గిలమై ఉన్నారు. పిడికెడు మెతుకుల కంటే ఆత్మగౌరవం మిన్న అని నమ్మే మహర్ సైనికులు గొప్ప ధైర్యాన్ని చూపుతూ ముందుకు సాగారు.ఇరు సేనలు భీమా కోరేగావ్ దగ్గర ఎదురుపడ్డాయి.మహారాష్ట్ర రాష్ట్రంలోని పూణే జిల్లాలో భీమా కోరేగావ్ అనే చిన్న గ్రామం 25 మిల్లులను నడుపుతూ 1818 జనవరి 1న స్థాపించబడింది.భీమా నది ఒడ్డున ఉన్నది కోరేగావ్ గ్రామం.భీమా నదికి అవతలి వైపున పీష్వా సైనికులు యుద్ధానికి సిద్ధంగా ఉన్నారు.ఇంగ్లీషు సైనికులు కాలినడకన నడవడం వల్ల ఆకలి, దాహంతో ఇబ్బంది పడ్డారు. పోరాటం చేయడానికి వెనుకంజ వేశారు. పీష్వా సైనికులను చూసి ఇంగ్లీషువారు స్టేటస్ ఎఫెక్ట్ భయంతో తిరిగి వెళ్లేందుకు సిద్ధమయ్యారు.కానీ మహర్ సైనికులకు ఆత్మగౌరవ పోరాట చరిత్ర ఉంది. పీష్వా సైనికులను చూసిన మహార్ సైనికులు ఆక్రమణకు సిద్ధంగా ఉన్నారు. ఆత్మగౌరవం కోసం ఒక నగరం ఆకలితో ఉన్నట్టు వీరి సైనిక పటాలం కనిపించింది. ఎందుకంటే ఇక్కడి బ్రాహ్మణులు మహర్ కులానికి గౌరవం ఇవ్వలేదు, వారిని కేవలం జంతువులా చూసేవారు, దీంతో విసిగిపోయిన ఈ సమాజం బ్రిటిష్ వారితో పాటు పోరాడింది. భీమ్ కోరేగావ్ యొక్క చారిత్రాత్మక యుద్ధం. 500 మంది సైనికులు వీరోచితంగా పోరాడడానికి సిద్ధంగా ఉన్నారు. ఇంగ్లీష్ వారి నుండి ఆర్డర్స్ కోసం ఎదురుచూస్తున్నారు. ఒక్క ఛాన్స్ ఇవ్వండి, అందరినీ ఒక్కొక్కరిగా చంపేస్తాము' అంటాడు సిద్ధనక్ ఈ మాటలు వింటేనే ఆకలి, దాహం అన్నీ పోయి, సైనికులకు ప్రాణం వస్తుంది.బ్రిటీష్ కమాండర్ ఆజ్ఞ లభించగానే సింహాలై విజృంభించారు మహార్ సైనికులు.ఇరువురు సైన్యాల మధ్య యుద్ధం ఉదయం 9:00 నుండి రాత్రి 9:00 గంటల వరకు నిరంతరం కొనసాగుతుంది. కేవలం 500 మంది మహర్ సైనికులు ఎదుటివారి గుండెల్లో గుబులు పుట్టేలా యుద్ధం చేశారు. సుమారు 28,000 పీష్వా సైనికులను చంపారు.ఈ యుద్ధం కేవలం యుద్ధం కాదు జీవన పోరాటం. శతాబ్దాలుగా దళిత సమాజానికి అన్యాయం చేస్తున్న బ్రాహ్మణవాద భావజాలాలను సమాధి చేసి, అటువంటి బ్రాహ్మణవాద భావజాలాలను అంతమొందించే సంస్కరణ. ఈ తరహా యుద్ధం ప్రపంచంలో ఎప్పుడూ జరగలేదు, ఎందుకంటే భీమా కోరేగావ్‌లోని మహర్ సైనికులు మానవ ధర్మం కోసం పోరాడి తమ అస్తిత్వాన్ని మరియు ఆత్మగౌరవాన్ని సజీవంగా ఉంచుకోవడానికి యుద్ధం చేసి విజయం సాధించారు. కొత్త చరిత్ర సృష్టించినదిగా ప్రపంచంలో ఇది మొదటి యుద్ధం. ఈ యుద్ధాన్ని చూసిన తర్వాత, మహర్ సైనికులు చాలా శక్తివంతులని, మహర్ సమాజం ఎవరి ముందు తలవంచదని, ఎవరికీ బానిసలుగా ఉండదని తెలుసుకున్నారు. ఎవరికీ అన్యాయం చేయకుండా మానవత్వానికి మద్దతు ఇస్తుందని మానవ హక్కుల కోసం పోరాడుతుందని గమనించారు. ఈ విజయ బావుతాను గుండెల్లో నిలుపుకున్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రతి సంవత్సరం జనవరి 1వ తేదీన భీమా కోరెగావ్‌కు వెళ్లి అక్కడ ఉన్న భీమ్ సైనికులకు నమస్కరించి నివాళులు అర్పించేవాడు.''నేను చాలా అదృష్టవంతుడిని, నేను మహర్ కులంలో పుట్టాను. ఎందుకంటే మహర్ కులంలో జన్మించాను. అతను చాలా శక్తివంతుడు మరియు చాలా దయగలవాడు" అని లోకానికి చాటి చెప్పేవాడు. నేటికీ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలు ముందుకు సాగుతున్నాయి. ప్రతి జనవరి 1వ తేదీన దళిత సమాజం ఈ విజయ దవస్ శుభాకాంక్షలు తెలుపుతుంది. భీమా కోరేగావ్‌కు వెళ్లి మా పాదాభివందనం చేస్తున్నది.

**మధనూరే రాహుల్**



**పరిశోధకుడు హిందీ విభాగం**
**6305397692**

# అక్షర తోరణం!



'పుస్తకం నాకు గాఢనిద్రలో నుండి వెలుతురు తోటలోకి/ దారి చూపే వెన్నెల పూదోట/ మామూలు మనిషిని కావడానికీ బుద్ధుడు కావడానికీ/ ఎన్నెన్నో బోధనల్ని చేసేది పుస్తకమే/ మనిషిగా మనగలగడానికీ/ పదిమందిని మానవతా స్ఫూర్తితో అక్కున చేర్చుకోవడానికీ/ పుస్తకం ఒక జీవన మార్గం/ పుస్తకమే ఒక జీవన గమ్యం' అంటారు గ్రంథాలయ యాత్రికుడు మంచికంటి. రాతి యుగం నుంచి రాకెట్ యుగం వరకూ సమాజ అభివృద్ధి యానానికి పుస్తకాలే నిచ్చెన మెట్లు. ప్రపంచంలో ఎన్ని మార్పులు వచ్చినా మానవాభివృద్ధిలో అత్యంత కీలకం పుస్తకం. అందుకే అంటాడు ఆల్బర్ట్ ఐన్‌స్టీన్– 'మానవుడు సృష్టించిన వాటిలో గొప్పది పుస్తకం' అని. మనిషి జీవితాన్ని తీర్చిదిద్దేది పుస్తకమే. సమాజ మార్పులోనూ ముఖ్యపాత్ర పోషిస్తుంది పుస్తకం. కాగితాల్లో నిక్షిప్తం చేయబడిన దశాబ్దాల చరిత్ర పుస్తకాల్లో అమృతంలా ప్రవహిస్తూంటుంది. ఏ కాలం పుస్తకం చదివితే ఆ కాలంలోని చారిత్రక, భౌగోళిక, సామాజిక, సాంస్కృతిక వికాసంలోకి పఠితులను తోడ్కొని పోతుంది. ఒక సమాజపు అత్యున్నత స్థితిని కొలవగలిగే ప్రమాణాలే పుస్తకాలు. చదవడం అలవాటున్న వ్యక్తిని పరిపూర్ణమైన మనిషిగా మార్చేస్తుంది పుస్తకం.ప్రతియేటా నూతన సంవత్సరాన్ని వెంటబెట్టుకొని, సంక్రాంతికి ముందే వచ్చే మరో పెద్ద పండుగ విజయవాడ పుస్తక మహోత్సవం. ఒకటి కాదు, రెండు కాదు, వేలాది పుస్తకాలు ఒకేచోట బొమ్మల కొలువులా హేమంతంలో విరబూసిన చామంతుల్లా విద్యుద్దీపాల కాంతిలో విజ్ఞానజ్యోతులై ప్రకాశిస్తుంటాయి. విజయవాడ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న 34వ పుస్తక మహోత్సవం డిసెంబర్ 28 నుంచి జనవరి 7వ తేదీ వరకూ కొనసాగుతుంది. పుస్తకాలు మనకు అత్యంత ప్రియమైన సహచరులు, ప్రియనేస్తాలు. మనం ఎదగడానికి, నేర్చుకోడానికి మన ఊహలను, ప్రపంచం గురించిన అవగాహనను పెంచడానికీ పుస్తకాలు దోహదపడతాయి. సాహిత్యంలోని అన్నిరకాల ప్రక్రియలను నింపుకొన్న పాత, కొత్త పుస్తకాల మేలు కలయిక ఈ పుస్తక మహోత్సవం. ముఖ్యంగా ఈ పుస్తక ప్రదర్శనకు పిల్లలను తీసుకురావడానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చొరవ చూపాలి. వారితో ఒక్క పుస్తకమైనా కొనిపించాలి చదివించాలి. ఒక్కో చిత్రంలో నటించాక తనకు వచ్చిన పారితోషికంతో మొదట 100 డాలర్లకు పుస్తకాలు కొనేవాడట చార్లీ చాప్లిన్. పుస్తకాన్ని మించిన స్నేహితుడు, సన్నిహితుడు మరొకరులేరు. 'నేను ఇంతవరకూ చదవని పుస్తకాన్ని తీసుకువచ్చి నన్ను కలిసిన వ్యక్తి నా ప్రాణ స్నేహితుడవుతాడు' అంటాడు అబ్రహాం లింకన్. నేటి ఆధునిక సమాజంలో ఎన్ని సాంకేతిక మార్పులు వచ్చినా, ఏఐ వంటి చాట్ బాట్‌లు ఎన్ని వున్నా పుస్తక పఠనాన్ని మించినది లేదు. ట్యాబ్స్, ఈబుక్స్, యాప్స్ వంటివి అందుబాటులోకి వచ్చినా పుస్తకం చదివిన అనుభూతి వాటితో కలుగదు. పైగా ఆ ఎలక్ట్రానిక్ పరికరాల నుంచి వెలువడే రేడియేషన్ కళ్లకు హాని కలిగిస్తుందన్న విషయం అందరికీ తెలిసిందే. ప్యూ రీసెర్చ్ అంచనా ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 61శాతం పట్టణవాసులు, 58 శాతం గ్రామీణ ప్రాంత వాసులు పుస్తకాలు చదువుతున్నారు. భారత్‌లో 47 శాతం మంది పట్టణ, 53 శాతం మంది గ్రామీణ ప్రాంత చదువరులున్నారు. కాగా, తెలుగులో 14శాతం మంది పుస్తకాలు చదువుతున్నారు. మొత్తంగా భారతీయులు వారానికి 10.42 గంటలు చదువుతున్నారు. అమెరికన్ పుస్తకాల మార్కెట్‌ని పరిశీలిస్తే గతేడాది అమ్ముడైన ప్రతి ఐదు ప్రతుల్లోనూ నాలుగు అచ్చు పుస్తకాలేనట. స్మార్ట్‌ఫోన్ అరచేతిలో వున్నా పుస్తకం హస్తభూషణం అన్న మాట ఇంకా మనకబారలేదని ఈ లెక్కలే చెబుతున్నాయి. మంచి పుస్తకాలు చదవడం వల్ల ఎలాంటి చెడు ప్రభావాలూ వుండవు. 'పుస్తకమే ఆత్మ వంటిది/ చదివితే కమ్మగుంటది/ ప్రతి మాట ప్రతి పుట/ నోటి కూడవుతది/ మెదడుకి పదును పెడతది'– అంటాడో కవి. పఠనం మనసును వికసింపజేస్తుంది, విస్తరింపజేస్తుంది. సత్ సాహిత్యం, సత్ సాంగత్యం మనో వికాసాన్ని పెంచుతుంది. పుస్తక పఠనాన్ని మహోద్యమంగా ముందుకు తీసుకెళ్లాలి. భావితరానికి విజ్ఞాన బాంఢాగారాన్ని అందించాలి.

## ఆల్ తెలుగు ప్రజా పార్టీ తరఫున రాష్ట్రంలోని ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

**పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ముండ్లపాటి పిచ్చయ్య**




బద్వేల్, ప్రజాపాలన ప్రతినిధి: సోమవారం నాడు పాత్రికేయుల సమావేశాలు మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన వాళ్లు తెలుగు ప్రజా పార్టీ అధికారంలోకి తెచ్చేందుకు బడుగు బలహీన వర్గాలకు కృషి చేయాలని కోరారు రాబోయే ఎన్నికలలో రాష్ట్రంలో ఆల్ తెలుగు ప్రజా పార్టీ 170 స్థానాల్లో పోటీ చేస్తుందని ఆల్ తెలుగు ప్రజా పార్టీ యొక్క మేనిఫెస్టో ప్రకారం అత్యధిక జనాభా గల బీసీల నుండి సీఎం చేయడమే ప్రధాన అజెండా అని అన్నారు పేద బడుగు బలహీన వర్గాల వారిని లక్ష అధికారులు చేయడమే ప్రధాన ఏజెండా అన్నారు రాష్ట్రంలో నిరుద్యోగ నిర్మూలన ఉచిత వైద్యం అందించడం ఉచిత విద్యను అందించడం ప్రధాన అంశం అన్నారు ప్రతి ఒక్కరూ అభివృద్ధి మార్గంలో పైనుంచి దానికి పరిశ్రమలు ఏర్పాటు చేయడం తద్వారా నిరుద్యోగ సమస్య తీర్చడానికి కృషి చేయుటకు పార్టీ పనిచేస్తుందన్నారు రాష్ట్రంలో పూరి గుడిసెలు లేకుండా చేయడం అందరికీ పక్కా గృహాలు ఏర్పాటు చేయడం ప్రధాన అంశం అన్నారు నవంబర్ నెల 30 తేదీన పార్టీ ఆవిర్భావ దినోత్సవం నాడు నేషనల్ అధ్యక్షులు కటికల శివ భాగ్య రావు గారు ప్రారంభించిన ఈ పార్టీ ప్రజల్లో ఆసక్తి రేపుతోందని ప్రతి ఒక్కరూ కులమతాలకు అతీతంగా ఆదరించడం జరుగుతుందని తప్పక రాష్ట్రంలో ఆల్ తెలుగు ప్రజా పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు రాష్ట్ర జనాభాలో ఎక్కువ శాతం ఉన్న బడుగు బలహీన వర్గాల వారిని రాష్ట్ర పాలకులుగా ఎన్నుకుందామని స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు దాటిన రాష్ట్రాన్ని పరిపాలించింది రెండు కులాలని అత్యధిక జనాభా గల బీసీలు సీఎం స్థానంలో ఎందుకు ఉండకూడదని అందుకు ప్రతి బీసీ నాయకులు కృషి చేయాలని కలిసి రావాలని బీసీలలో సీఎం చేయుటకు ఎస్సీ ఎస్టీ ముస్లిమ్స్ బుద్ధిస్ట్ అందరూ కలిసి వస్తున్నారని ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం కోరారు ప్రతి ఒక్కరికి పావలా వడ్డీతో పది లక్షల వరకు రుణ సౌకర్యం కల్పిస్తుందని అందరికీ ఆల్ తెలుగు ప్రజా పార్టీ పార్టీ అందుబాటులో ఉంటుందని రాష్ట్ర ప్రజలు కొత్త పార్టీని ఆదరించి అభిమానించి అధికారంలోకి తెచ్చేదానికి కృషి చేయాలని కోరారు.

## వైయస్ విగ్రహానికి అంగన్వాడీల వినతిపత్రం




నరసాపురం, జనవరి 1 (ప్రజాపాలన ప్రతినిధి) :తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి ఉద్యోగులు చేపట్టిన సమ్మె 21వ రోజు చేరుకుంది. దీనిలో భాగంగా నరసాపురం నియోజక వర్గానికి చెందిన అంగన్వాడి ఉద్యోగులు స్థానిక స్టీమర్ రోడ్డులో ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వదకు చేరుకుని అంగన్వాడీ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని మీ కుమారుడు ముఖ్యమంత్రి జగన్ కు కలలో తెలపాలని కోరుతూ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేపట్టి 21 రోజులు అవుతున్నా ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్న జగన్మోహన్ రెడ్డి మనసును ఆయన తండ్రి మార్చగలరనే ఉద్దేశంతో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వినతిపత్రం అంద జేశామని తెలిపారు. స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి తమ కుమారుడైన ముఖ్యమంత్రి జగన్ కు తప్పకుండా కలలో కనిపించి తమది మాట తప్పని, మడమ తిప్పని వంశమని అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని జగన్ కు హితబోధ చేస్తారని తద్వారా తమ డిమాండ్లు పరిష్కారం అవుతాయని తాము ఆశిస్తున్నట్లు ఆయన ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి పొన్నాడ రాము అంగన్వాడి నాయకులు ఏ నీలిమ జి శ్రీలక్ష్మి కే వెంకటలక్ష్మి ఎస్ ఉమా కే స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ గ్రంధికి శుభాకాంక్షల వెల్లువ



భీమవరం, జనవరి 1 (ప్రజాపాలన ప్రతినిధి) :నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆకాంక్షించారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో సోమ వారం నూతన సంవత్సర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు, పార్టీలకు అతీతంగా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈవేడుకల్లో పాల్గొన్నారు. గత నెల 29 న భీమవరంలో జరిగిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటనలో గ్రంధి శ్రీనివాసుకు స్వయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సీటు ఖరారు చేస్తూ సంకేతాలు ఇవ్వడంతో ఈ వేడుకలకు మరింతగా జన సందోహం పెరిగింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆయన కార్యాలయానికి తరలివచ్చి ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఒక్కరిని ఆప్యాయతతో పలకరించి వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి జీవితాంతం రుణపడి ఉంటానని ఆయన పేర్కొన్నారు.

## జనసేన కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



నరసాపురం, జనవరి 1 (ప్రజాపాలన ప్రతినిధి) :నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం స్థానిక నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను పార్టీ శ్రేణుల మధ్య అత్యంత ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యులు, తెదేపా- జనసేన రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యులు, నరసాపురం నియోజకవర్గ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ ఈ వేడుకల్లో పాల్గొని కేకు కట్ చేసి పార్టీ నాయకులకు కార్యకర్తలకు తినిపించారు. నియోజక వర్గంలోని నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నేతలు, వీర మహిళలు ఈ వేడుకలలో పాల్గొని బొమ్మిడి నాయకర్ కు పుష్ప గుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బొమ్మిడి నాయకర్ ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ఈ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లోకి వైసీపీ అలక ఎమ్మెల్యేలు

కర్నూలు, జనవరి 1,ఏపీ రాజకీయాలపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఫోకస్ పెట్టారా? వైసీపీ అలక ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లో చేర్పించేలా కసరత్తు చేస్తున్నారా? అందుకోసం రేవంత్ దూత ఒకరు అలక ఎమ్మె?ల్యేలకు టచ్‌లో ఉన్నారా? కాంగ్రెస్‌లో చేరితే హైదరాబాద్‌లో మీ ఆస్తులు పదిలం.. మీరు కాంగ్రెస్‌లో చేరితే మీ వ్యాపారాలకు సహకరి స్తామం టూ నేతలను వలలో వేసుకునే ప్రయత్నం చేస్తున్నారా? ఈ ప్లాన్ సక్సెస్ అయితే వైసీపీ ఓట్లు చీలి టీడీపీకి లాభం చేకూరనుందా? అంటే అవుననే సమాధానం వస్తోంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో తన మార్కును చూపిం చుకునేందుకు, కనీసం 40 మంది అలక ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లో చేర్పించి తన సత్తా ఏంటో నిరూపించుకునేందుకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నాలు చేస్తుండడం వైసీపీ నేతలను ఇరకాటంలో పడేసింది. అలక నేతలు కూడా కాంగ్రెస్‌లో చేరేందుకు ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలకు ముందే రాజకీయ వేడి మొదలైంది. రాష్ట్ర విభజన నాటి నుంచి ఏపీలో కాంగ్రెస్ పార్టీ నామ రూపాల్లేకుండా పోగా.. తెలంగాణలో మాత్రం సీఎం రేవంత్ రెడ్డి రూపంలో పుంజుకుంది. అదే ఒరవడిని ఏపీలో తీసుకొచ్చి రెండు తెలుగు రాష్ట్రాల్లో తన మార్కును చూపిం చుకునేందుకు తెలంగాణ సీఎం కసరత్తు చేస్తున్నారు. ఏపీలో సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండడంతో రోజుకో కథనం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తాజాగా ఏపీ సీఎం జగన్ అభ్యర్థులను మార్చే పనిలో ఉండగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఏపీలో దాదాపు 40 మందిని కాంగ్రెస్ పార్టీలో చేర్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. అందుకోసం ఆయన తన దూతను అలక ఎమ్మె?ల్యేలపై ఫోకస్ చేయాలని ఆదేశాలివ్వడంతో ఆ దూత అదే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. తను అనుకున్నది అనుకున్నట్లు జరగాలని, జరుగుతుందని నమ్మే కొద్ది మందిలో జగన్ ఒకరు. ఆయన 70 మంది అభ్యర్థులను మార్చడమో తీసేయడమో చేస్తున్నారు. అయితే జగన్ కొత్తవా రిని పెట్టి గెలిపిద్దామనుకుంటే రేవంత్‌రెడ్డి జగన్‌కు భారీ షాకిచ్చారు. ఏపీలో ఏ పార్టీ ఎమ్మెల్యేకైనా తెలంగాణలో ఆస్తులు, వ్యాపారాలు ఉంటాయన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జగన్ మార్చిన ఎమ్మెల్యేలతో రేవంత్ దూత ఒకరు వివరాలు సేకరిస్తున్నారు. వారిని హైదరాబాద్‌లో మీ వ్యాపారాలకు సహకరిస్తాం.. కాంగ్రెస్‌లో చేరండి.. ఎలాగో 2024లో మోడీకి సీట్లు తగ్గుతాయి.. 2029లో కచ్చితంగా కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది.. మీరు కాంగ్రెస్‌లో చేరితో మంచి భవిష్యత్తు ఉంటుందని చెప్పి వారిని తమ వైపునకు తిప్పుకునే ప్రయత్నాలు చేస్తుండడం వైసీపీని ఇరకాటంలో పడేసింది. చాలా మంది వైసీపీ అలక ఎమ్మె?ల్యేలు రేవంత్ దూతకు సమ్మతం తెలుపుతున్నట్లు సమాచారం. వాస్తవానికి జగన్ వదిలేసిన ఎమ్మెల్యేలకు ఇది బంపరా ఫర్ అనే చెప్పాలి. ఎందుకంటే దీర్ఘకాలంగా చూసుకుంటే రేవంత్ సరసన చేరడమే వారికి ఎక్కువ ఉపయోగం. కాబట్టి చాలామంది రేవంత్ దూతకు టచ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. తెలంగాణ సీఎం ప్లాన్ సక్సెస్ అయితే మాత్రం ఏపీ వైసీపీలో భారీ స్థాయిలో ఓట్లు చీలనున్నాయి. దాదాపు 40 మందిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడమే లక్ష్యంగా పెట్టుకోవడంతో టీడీపీకి కలిసి రానుందని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ తరఫున పరోక్షంగా టీడీపీని గెలిపించే అవకాశాలున్నాయని రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు. ఏపీ వైసీపీలో అలక ఎమ్మెల్యేలతో రేవంత్ దూత ఎలాగూ సీటు రానపుడు మీరు ఆ పార్టీలో ఉన్నా ఉపయోగం లేదని, ఈ ఐదేళ్లు మీ వ్యాపారాలు బాగుంటాయని, ఒక వేళ మీకు బలం ఉంటే ఈ ఎన్నికల్లో గెలుస్తారు.. కానీ పార్టీ మీద ఇపుడు జనంలో నెగెటివిటీ లేదు. కాబట్టి కాంగ్రెస్‌లో చేరండి అని రేవంత్ దూత బ్రెయిన్ వాష్ చేస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం వైఎస్ షర్మిలకు పార్టీ పగ్గాలు ఇవ్వనున్నారనే వార్తలు విన్పిస్తున్న నేపథ్యంలో ఆమెకూ ఈ ప్లాన్ కలిసి రానుందనే చర్చ సాగుతోంది. మొత్తానికి జగన్ అనుకున్నది ఒకటి, అవుతున్నది ఒకటి.. రేవంత్ ప్లాన్ సక్సెస్ అయితే వైసీపీ ఓటు భారీగా చీలి వైసీపీ కుదేలవడం ఖాయంగా కన్పిస్తోంది. ఎమ్మెల్యేలు కూడా రేవంత్ దూత మాట విని కాంగ్రెస్‌లో చేరితే రేపటి రోజున టీడీపీ అధికారంలోకొచ్చినా తమకు ఏ ప్రమాదం ఉండదని భావిస్తున్నట్లు సమాచారం.

## నూతన సంవత్సరం ప్రజల్లో కొత్త ఉత్తేజానికి ఊపిరి పోయాలి: మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట జనవరి 1 ప్రజాపాలన ప్రతినిధి పట్టణం లో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నూతన సం వత్సర వేడుకలు మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య మాజీ మత్రి నెట్టెం రఘురాం ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి పలువురు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు విరివిగా హాజరై శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఈ కార్యక్ర మంలో భాగంగా తాతయ్య నెట్టెం రఘురాన్ని దృశ్యా లువతో సత్కరించి నూతన సంవత్సర వేడుకలకు శ్రీ కారం చుట్టారు ఈ కార్యక్రమంలో భాగంగాతాతయ్య నియోజకవర్గంలోని ప్రతి గ్రామ, మరియు పట్టణంలో ని ప్రతి వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యక ర్తలు, అభిమానులు, మహిళలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు

























## శ్రీశైలం ఆలయానికి పెరిగిన భక్తుల రద్దీ

నంద్యాల, ప్రజాపాలన ప్రతినిధి: శ్రీశైలం ఆలయానికి భక్తుల రద్దీ పెరిగింది భక్తులు ఏపి తెలంగాణ మహారాష్ట్ర నుంచి అధిక సంఖ్యలో శ్రీశైలం ఆలయానికి చేరుకున్నారు వేకువజామున నుంచే భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామిఅమ్మవార్లను దర్శించుకుంటున్నారు నూతన సంవత్సరం అందులోను శివునికి ప్రీతికరమైన రోజు సోమవారం కావడంతో భక్తులు భక్తి భావంతో స్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు క్యూలైన్లలో భారులు తీరారు స్వామివారి దర్శనానికి సుమారు 5 గంటల సమయం పడుతుంది ఆలయ క్యూలైన్లన్ని భక్తులతో నిండిపోయాయి భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో స్వామివారి గర్భాలయ అభిషేకాలు స్వామివారి సామూహిక అభిషేకాలు స్వామివారి స్పర్శ దర్శనాలు తాత్కాలికంగా నిలుపుదల చేసినట్లు ఈఓ పెద్దిరాజు వెల్లడించారు భక్తుల రద్దీ అనూహ్యంగా పెరగడంతో భక్తులందరికి స్వామివారి అలంకార దర్శనానికి దేవస్థానం అధికారుల అనుమతిస్తున్నారు నూతన సంవత్సరం మొదటిరోజు భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామిఅమ్మవార్లను దర్శించుకుని పూజలు నిర్వహిస్తున్నారు భక్తులకు స్వామివారి దర్శనానికి ఇబ్బందులు కలుగకుండా అన్నిఏర్పాట్లు చేశారు క్యూలైన్లలో భక్తులకు పాలు మంచినీరు స్వామివారి ప్రసాదం అందిస్తున్నారు

## భారీ యాక్సిడెంట్..ముగ్గురి దుర్మరణం

ఒంగోలు, ప్రజాపాలన ప్రతినిధి:ప్రకాశం జిల్లాలో ఘోర రోడ్డుప్రమాదం చోటుచేసుకుంది. బేస్తవారిపేట మండలం లోని అనంతపురం అమరావతి జాతీయ రహదారి పై చెట్టిచర్ల వద్ద ముందు వెల్తున్న బైక్ ను వెనుక నుండి బొలేరో వాహానం ఢీకొంది. ఈ ఘటన లో బైక్ పై ఉన్న ముగ్గురు వ్యక్తుల్లో ఇద్దరు కింద పడి చని మృతి చెందగా ఒకరు మాత్రం బైక్ లో నుండి వచ్చిన మంటలు అంటుకుని మృతి చెందాడు. మృతులు రాహుల్, శ్రీను, పవన్ గా తెలుస్తోంది.

# ఏపీలో మైండ్ గేమ్...

విశాఖపట్టణం, జనవరి 1, ఆంధ్రప్రదేశ్‌లో జమిలీ ఎన్నికలు జరగనున్నాయి. అసెంబ్లీతో పాటు లోక్ సభ ఎన్నికలు మార్చి, ఏప్రిల్‌లో జరిగే అవకాశం ఉంది. ఈ క్రమంలో రాజకీయ పార్టీల మధ్య పొత్తుల అంశం రోజు రోజుకు హాట్ టాపిక అవుతోంది. ఇప్పటికి జనసేన, టీడీపీ కలిసి పోటీ చేయాలని నిర్ణయించుకున్నాయి. తము జనసేనతో పొత్తుల్లో ఉన్నామని బీజేపీ పదే దే చెబుతోంది. టీడీపీతో కలిసి పోటీ చేస్తామంటున్న జనసేన కూడా బీజేపీతో విడిపోయామని ఎక్కడా చెప్పడం లేదు. ఈ కన్ఫ్యూజన్‌లో ఏపీ రాజకీయాల్లో ఒకరి మీద ఒకరు మైండ్ గేమ్ ప్రారంభించారన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. టీడీపీ, జనసేన కూటమిలో బీజేపీ చేరబోతోందని.. నివేదిక మొత్తం ప్రధాని మోదీ వద్దకు చేరిందని.. సంక్రాంతి లోపే నిర్ణయం తీసుకుంటారని ఓ ప్రచారం జోరుగా సాగుతోంది మీడియాలోనూ ఇదే వస్తోంది. ఏపీలో గత ఎన్నికల్లో బీజేపీ పార్టీకి నోటా కంటే తక్కువ ఓట్లు వచ్చాయని ఇతర పార్టీలకు చెందిన కొంత మంది నేతలు విమర్శలు చేస్తూంటారు. అలా అయితే బీజేపీని పట్టించుకోకూడదు కానీ బీజేపీని కూటమిలో కలువుకోవాలని ఎందుకు అనుకుంటారని ఆ పార్టీ నేతలు ప్రశ్నిస్తున్నారు. బీజేపీకి కనీసం ఆరు నుంచి ఎనిమిది శాతం ఓట్లు ఉంటాయయని అన్ని రాజకీయ పార్టీలు తాము బీజేపీకి దగ్గర అని ప్రచారం చేసుకుని బీజేపీకి ఓటేసినా.. మాకు ఓటేసినా ఒకటే అని నమ్మిస్తున్నాయని అందుకే తమ ఓటు బ్యాంక్ వేరే పార్టీలకు వెళు ్తుందని చెబుతున్నారు.

ఏపీలో లోక్‌సభ ఎన్నికలతో పాటే అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఓటింగ్ ప్రయారిటీలో జాతీయ అంశాలు ప్రధానంగా ఉంటాయి. ఇది బీజేపీకి మరింతగా మేలు చేసే అవకాశం ఉంది. కూటమిలో ఉ ంటే.. ఆ కూటమి వైపే ప్రజలు మొగ్గు చూపే అవకాశం ఉంది. ఇటీవల ఏబీపీ న్యూస్ – సీ ఓటర్ నిర్వహించిన ఒపీనియన్ పోల్‌లో ప్రధానిగా మోదీకి 56 శాతం మద్దతు ఉన్నట్లుగా తేలింది. లోక్ సభ ఎన్నికలు ప్రధాన మంత్రి ఎవరు అనే ప్రాతిపదికనే జరుగుతాయి. అందుకే ఓటర్ల ప్రయారిటీ ఎక్కువగా బీజేపీకి మద్దతిచ్చే పార్టీకే ఉంటుంది. ప్రాంతీయపార్టీలు పోటాపోటీగా బీజేపీకి తామంటే తాము సపోర్టుగా ఉంటామన్న రాజకీయం చేస్తూ ఓటర్లను నేరుగా బీజేపీ వైపు రాకుండా చేస్తున్నారని బీజేపీ నేతలంటున్నారు. . ఈ క్రమంలో బీజేపీతో పొత్తులు పెట్టుకుంటే కలసి వస్తుందని భావిస్తున్నారు. అందుకే బీజేపీతో పొత్తులని అంటున్నారంటున్నారు. బీజేపీకి ఆరు లోక్ సభ, 17 అసెంబ్లీ సీట్లు ఆఫర్ చేసినట్లుగా మీడియాలో ప్రచారం జరుగుతోంది. అయితే దీన్ని మైండ్ గేమ్‌బా బీజేపీ వర్గాలు భావిస్తున్నాయి. అందుకే బీజేపీ ఉ పాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి తాము 75 అసెంబ్లీ సీట్లు, 15 పార్లమెంట్ సీట్లు అడుగుతామని స్పష్టం చేశారు. పొత్తులపై కేంద్ర నాయకత్వం ఇప్పటి వరకూ చర్చలు జరపలేదని ఆయన స్పష్టం చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై పార్టీ హైకమాండ్ జనవరి మూడు, నాలుగు తేదీల్లో కీలక సమావేశాలు నిర్వహించనుంది. ఆ సమావేశాల్లో పొత్తులపై అభిప్రాయాలు తెలుసుకుని.. తదుపరి హైకమాండ్ నిర్ణయం తీసుకునే అవకాశం ఉ ందని అంటున్నారు. అందుకే మీడియాలో జరుగుతున్న ప్రచారం అంతా మైండ్ గేమేనని ఏపీ బీజేపీ నమ్ముతోంది.

## విశ్వరూప్ వర్సెస్ శ్రీకాంత్

అమలాపురం, జనవరి 1, అమలాపురం వైసీపీ టికెట్ విషయంలో తండ్రీకొడుకుల పంచాయితీ పీక్స్‌కి చేరినట్టే కనిపిస్తోంది. ఇన్‌ఛార్జ్‌గా తనకే బాధ్యతలు ఇచ్చారంటూ మంత్రి విశ్వరూప్ కుమారుడు శ్రీకాంత్ ఇప్పటికే ప్రచారం మొదలు పెట్టేశారు. అమలాపురంలో ఫ్లెక్సీలు, బ్యానర్లు కనిపిస్తున్నాయి. అయితే, ఈ వివాదంపై తొలిసారిగా నోరు విప్పారు విశ్వరూప్. డౌట్ లేదు.. తానే పోటీస్తున్నానంటూ క్లారిటీ ఇచ్చారు. పనితీరును బట్టే టికెట్‌లు ఇస్తారని.. అమలాపురంలో పోటీ చేసేది తానేనంటూ పేర్కొన్నారు. 175 సీట్లు గెలవాలనేదే సీఎం జగన్ లక్ష్యంమని, ఎవరికైనా టికెట్ కాదంటే వారికి మరో రూపంలో పదవులు వస్తాయని విశ్వరూప్ పేర్కొ?న్నారు. ఈ టర్మ్ తనదేనంటూ కాన్ఫిడెంట్‌గా చెప్పారు.అధిష్టానం ఇప్పటికే మంత్రి తనయుడు శ్రీకాంత్ పేరును ఖరారు చేసిందంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది. ఇవాళో, రేపో అధికారిక ప్రకటన వస్తుందంటున్నారు. అయితే, మంత్రి విశ్వరూప్ మాత్రం పోటీ చేసేది తానేనంటున్నారు. ఇది క్యాడర్‌ను కాస్త గందరగోళానికి గురి చేస్తోంది. తండ్రీ కొడుకుల మధ్య విభేదాలు స్పష్టంగా బయటపడడంతో.. శ్రీకాంత్ తీరుపై విశ్వరూప్ సన్నిహితులు, ముఖ్యనేతలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ శ్రీకాంత్‌కే టికెట్ ఇస్తే కనుక తాము ఇస్తే సహకరించేది లేదని విశ్వరూప్ వర్గం చెప్తోంది. అయితే, వీటిని పట్టించుకోకుండా కుమారుడు మాత్రం తన పని తాను చేసుకుపోతున్నారు.కుటుంబంలో విభేదాల విషయం బయటకు రావడంతో విశ్వరూప్ ఆచితూచి మాట్లాడుతున్నారు. కుమారుడికి టికెట్ అనే విషయాన్ని ప్రస్తావించకుండా.. పోటీలో తానే ఉంటానంటూ చెప్తున్నారు. పెద్దాయనే పోటీలో ఉంటున్నారు కాబట్టి కన్ఫ్యూజన్ వద్దనేలా ఆయన క్యాడర్‌కి మెసేజ్ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు.

# తెరపైకి సైకాలజికల్ వార్

దేశంలో వ్యూహకర్తలు లేనిదే ఎన్నికల్లో గెలవలేమనే వాతావర ణాన్ని సృష్టించారు. నాయకుల బలహీనతలను ఆసరా చేసుకొని డబ్బు సంపాదనే లక్ష్యంగా వ్యూహకర్తలు అడుగులేస్తున్నారు. నాయకులు ప్రజలతో సత్సంబం ధాలు కలిగుంటే ఏ వ్యూహకర్తలతో పనిలేదు. క్షేత్రస్థాయిలోని పార్టీ కార్యకర్తలతో పార్టీ అధినేతలు క్రమంగా సంబంధాలు కొనసాగిస్తే ప్రజలు ఏమనుకుంటున్నారో అనేది వ్యూహకర్తల కంటే పార్టీ కార్యకర్తలే ఎక్కువగా చెప్పగలుగుతారు. ఎన్నికల వ్యూహంలో పీకే స్ట్రయిక్ రేట్ చూసి ఆయన ఎటువైపు నిలబడితే అటే గెలుపనే భ్రమ పడేవాళ్ల సంఖ్య పెరిగింది. మరోవైపు పీకే ఏ పార్టీనీ గెలిపించరు, గెలిచే పార్టీనే ఎంచుకోవడమే అతని వ్యూహమనే ప్రచార ముంది.రాజ కీయపార్టీకి ప్రజలే ముఖ్యం. ప్రజల్లో లేని పార్టీని ఏ వ్యూహకర్తా పైకి లేపలేడు. అధికారంలోకి రావాలంటే కన్సెల్టెన్సీ వ్యూహాల కంటే ప్రజల విశ్వాసం, కార్యకర్తల బలమే ప్రధానం. లేకపోతే వ్యూహకర్తల పన్నాగాలలో చిక్కుకొని పార్టీలు భం గపాటుకు గురవడం ఖా యం.సైక లాజికల్ వార్‌లో నిజంగా వ్యూహ కర్తల ప్రణాళికలు ఎంతవరకు పని చేస్తాయి వంటి ప్రశ్నలకు సమాధానాలు అన్వేషించే క్రమంలో పీపుల్స్ పల్స్ చేసిన అధ్యయనంలో పలు ఆసక్తికరమైన విషయాలు వెలు గులోకి వచ్చాయి.ఇటీవల తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ కోసం సునీల్ కనుగోలు వ్యూహాలు రచించారని మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరిగినా ఆ పార్టీ గెలుపు తర్వాత పీసీసీ చీఫ్ మొదలుకొని ప్రధాన నేతలెవరూ ఆయన పేరే ఎత్తలేదు. తెలంగాణలో పెద్దఎత్తున బీఆర్ఎస్‌పై ప్రజావ్యతిరేకత ఏర్పడడంతో ప్రజలు వర్సస్ బీఆర్‌ఎస్‌గా ఎన్నికలు జరిగాయి. నిజంగా సునీల్ కనుగోలుతోనే తెలంగాణలో కాంగ్రెస్ గెలుస్తే మన దేశంలో 90వ దశకం నుంచి నాయకులు సర్వేలపై, వ్యూహకర్తలపై ఆధా రపడటం పెరు గుతూ వచ్చింది. ఇదంతా ఒకప్పుడు తెరవెనక సాగే కథగా ఉండేది. ప్రశాంత్ కిషోర్ దానిని ఇప్పుడు తెర ముందుకు



తీసుకొచ్చి, పొలిటికల్ కార్పోరేట్ బిజినెస్‌గా మార్చారు. ఎంబీఏ గ్రాడ్యుయేట్స్ ఒక వస్తువును అమ్మినట్టు, పీకే తన టీమ్‌తో 'హైప్'ని సృష్టిస్తూ రాజకీయ పార్టీలను, అభ్యర్థులను తన క్లయింట్స్‌గా చేసుకున్నారు. ఆయన మార్కెటింగ్ చతురతతో పాపులారిటీ సంపాదించుకున్నాడు. దీంతో ఇప్పుడు రాజకీయాల్లో ఆయన పేరు మారుమోగుతోంది.ఇక ఏపీ రాజకీయాలను పరిశీలిస్తే కేవలం రాజకీయల వ్యూహాల కోసమే అయితే, చంద్రబాబు పీకేని రహస్యంగా సంప్రదించి ఆయన సలహాలు, సూచనలు తీసుకునేవారు. ఇందుకు భిన్నంగా గన్నవరం విమానాశ్రయంలో లోకేశ్‌తో కలిసి పీకే రావడం, దీన్ని మీడియాకు లీక్ చేయడం ద్వారా వైస్సార్సీపీ కార్యకర్తల్లో టీడీపీ అలజడి సృష్టిస్తూ సైకలాజికల్ వార్ మొదలుపెట్టింది. గత ఎన్నికల్లో వైఎస్సార్సీపీకి పని చేసిన పీకే తమను గెలిపించడానికి వచ్చిన విభీషణుడని టీడీపీ శ్రేణులు భావిస్తుండగా పీకే టీడీపీని నాశనం చేయడానికి వెళ్లిన శకుని అని వైఎస్సార్సీపీ వర్గం అనుకుంటోంది. చంద్రబాబుతో పీకే సమావేశం తర్వాత ఐ ప్యాక్ సంస్థ ఎక్స్ ఖాతాలో స్పందిస్తూ ఏపీలో జగన్ నేతృత్వంలోని వైఎస్సార్సీపీకి తమ సేవలు కొనసాగుతాయని, 2024లో తమదే విజయమని ట్వీట్ చేసింది. దీంతో ఎవరు ఎటువైపో అర్థంకానీ గందరగోళ పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయి. నిన్నటి వరకు వైఎస్సార్సీపీ వాళ్లకు మిత్రుడిగా ఉన్న పీకే ఇప్పుడు శత్రువు అయ్యారు. టీడీపీ–జనసేన వాళ్లకు నాటి శత్రువుతోనే ఈ రోజు స్నేహం చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. రాజకీయాల్లో శాశ్వత శత్రువులుండరని చెప్పడానికి ఇదొక ఉదాహరణ.నిజాయితీ, నిబద్ధత అనేవి కార్యకర్తల స్థాయి మాటలు. ఇందుకు భిన్నంగా లాభం, లబ్ది వ్యాపార సూత్రాలను రాజకీయ వ్యూహకర్తలు అనుసరిస్తున్నారు. గత ఎన్నికల్లో వైఎస్సార్సీపీకి పని చేసిన పీకే ఇప్పుడు టీడీపీకి పని చేయడంలో తప్పు లేదు! ఇది చూసి వైఎస్సార్సీపీ అభిమానులు ఆందోళన చెందడంలో అర్థం లేదు! పాత క్లయింట్ వైఎస్సార్సీపీ మీద సానుకూలత లేకనో, 2019లో వైఎస్సార్సీపీని గెలిపించింది తానే అని క్రెడిట్ తీసుకోవడానికో, లేదా టీడీపీ నుంచి వ్యాపార లబ్ది కోసమో పీకే చంద్రబాబు గుమ్మం తొక్కారని వైఎస్సార్సీపీ కార్యకర్తలు వాస్తవాన్ని గుర్తించాలి.వాస్తవానికి టీడీపీ కోసం పీకే శిష్యులు రాబిన్ శర్మ, శంతన్ సింగ్ నాలుగేళ్ల నుంచి వ్యూహకర్తలుగా పని చేస్తున్నారు. 'బాదుడే బాదుడు', 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' వంటి కార్యక్రమాలు తప్ప పెద్దగా ప్రజాధారణ పొందిన కార్యక్రమాలేమీ వాళ్లు రూపొంది ంచలేకపోయారు. యువగళం పాదయాత్రను కూడా కార్పోరేట్ ఈవెంట్ లాగా మార్చేశారనే విమర్శలు ఉన్నాయి. పైగా అది అనుకున్నంత లక్ష్యం కూడా చేరలే కపోయి ంది!క్షేత్ర స్థాయిలో ప్రజలతో సంబం ధాలుం డే కింద స్థాయి నేతలు, కార్యకర్తలతో పార్టీ అధినేత˘లు నిత్యం సంబంధాలు కొనసాగిస్తే ప్ర జల అవసరాలు, ఆకాంక్షలు తెలు స్తాయి. వాటిని అనుగుణంగా నిర్ణయాలు తీసుకునే అవకాశాలు పార్టీలకుంటాయి. చంద్రబాబు, జగన్, కేసీఆర్, రేవంత్‌తో సహా ఏ అధినేత అయినా పార్టీ కార్యకర్తలతో సమావేశాలు, వీడియో కాన్ఫిరెన్స్‌లు నిర్వహిస్తారు. అధినేతలు చెప్పిందే కార్యకర్తలు వినాల్సివస్తున్న పరిస్థితుల్లో ప్రజలకు ఏమి కావాలో పైవారికి తెలియక వ్యూహకర్తల వలలో చిక్కుకుంటున్నారు.ఎమర్జెన్సీ తర్వాత కాళ్లకి బలపం కట్టుకుని దేశమంతా తిరిగిన ఇందిరాగాంధీ 1980లో కాంగ్రెస్‌ని తిరిగి అధికారంలోకి తీసుకొచ్చారు. ఇందుకు ఆమె ఏ వ్యూహకర్తలనూ నియమించుకోలేదు. 1983లో ఏపీలో ఎన్టీ రామారావు కూడా వ్యూహకర్తల సహాయం లేకుండానే ముఖ్యమంత్రి అయ్యారు. 2003లో ఎలాంటి కార్పోరేట్ కన్సెల్టెంట్ సంస్థల అండా లేకుండానే దివంగతనేత వైఎస్.రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర చేపట్టి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారు. 2014, 2018లో తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం వెనక కూడా ప్రజలు తప్ప ఏ వ్యూహకర్తా లేరు. కేవలం వ్యూహకర్తలతోనే విజయం సాధ్యమవుతుంది అంటే వీరు యూపీలో, ఏపీలో కాంగ్రెస్‌ని గెలిపించగలరా తెలంగాణలో, ఆంధ్రప్రదేశ్‌లో కమ్యూనిస్టులను అధికారంలోకి తీసు కురా గలరా?కార్యకర్తలు లేని పార్టీలకు వ్యూహకర్తలు ప్రాణం పోయలేరు. కార్యకర్తలను మించిన వ్యూహకర్త లు లేరని పార్టీలు తెలుసుకోవాలి. గ్రామాల్లోని సర్పంచ్ లేదా కార్యకర్తలతో మాట్లాడితే పార్టీ పరిస్థితి అవగాహనలోకి వస్తుంది. దీనికోసం టెక్నోక్రాట్స్ అక్కర్లేదు. వందల కోట్లు పెట్టి వ్యూహకర్తలను కాదు పెట్టుకోవాల్సింది 100 ఓట్లను ప్రభావితం చేసే కార్యకర్తను పట్టించుకుంటే, ఆ పార్టీ తరతరాలు నిలబడుతుందని గుర్తించాలి. ఐ ప్యాక్ చెప్పినట్టు విని, వేర్ల లాంటి కార్యకర్తల్ని, దిగువస్థాయి నాయకులను విస్మరిస్తే ఎలాంటి ఫలితాలు ఎదురవుతాయో చెప్పడానికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీకి ఎదురైన ఓటమే నిదర్శనం. విద్యార్థి రాజకీయాల్లో కూడా గెలవని వారి సలహాలతో నడుచుకుంటున్న నలభై ఏళ్ల టీడీపీకి కూడా ఇలాంటి పరిస్థితి ఎదురవ్వడానికి ఎక్కువ సమయం పట్టకపోవచ్చు.

## ఈ నూతన సంవత్సరం అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి

### ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు



నందిగామ జనవరి 1 ప్రజాపాలన ప్రతినిధి పట్టణం లో వైసిపి కార్యాలయంలో నూతన సంవత్సర వేడు కలు అభిమానులు కార్య కర్తలు పార్టీ నాయకులు ప్ర భుత్వ అధికారుల మధ్య స్థానిక ఎమ్మెల్యే జగన్ మో హన్ రావు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా ప్రారంభించారు ఈ కార్యక్రమంలో భాగంగా ముందు గా కేకును కోసి అందరికీ పంచారు ఈ సందర్భంగా ఎ మ్మెల్యే మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆ దేవు ని ప్రార్థిస్తున్నట్టు ఆయన తెలిపారు గతం తడిమిన అనుభవపాఠాలతో జాగ్రత్త పడితే భరోసాతో భవిష్య త్తులోకి అడుగేయవచ్చన్నారు. కాలం ఎంతో విలువైనదని.కాలం అనేది కొత్త గాయాలు చేసే అస్త్రమే కాద ని.పాత గాయాలు మాన్పే ఔషధం కూడా అని తెలి పారు.కొత్త సంవత్సరంలో ఎదురయ్యే సరికొత్త సవా ళ్లను తట్టుకొని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలనిసూ చించారుఅనంతరం నాలుగు మండలాలకు చెందిన అన్ని శాఖల అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సానుభూ తిపరులు, పలు గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన చెరుకూరి రవి



పోరుమామిళ్ల ప్రజాపాలన ప్రతినిధి: కడప జిల్లా పోరుమామిళ్ల మండలంలో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న ఎన్వైచ్ జీరో వన్ రెస్టారెంట్ నందు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు ఈ వేడుకలకు టిడిపి కార్యకర్తలు మరియు యువకులు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు పూలమాల సాల్వతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు ఎంతోమంది పేదలకు సహాయపడుతూ టిడిపి పార్టీకి సేవ చేస్తూ ఎల్లప్పుడూ కూడా అందరికి అందుబాటులో ఉంటున్న వ్యక్తి చెరకూరి రవి ఇలాంటి మంచి వ్యక్తి త్వం కలిగిన వారిని సన్మానించడం యువతకు చాలా ఆదర్శం ప్రతి పల్లెకు ప్రతి మండలానికి వెళ్లి ప్రజల యొక్క సమస్యలు తెలుసుకున్న వ్యక్తి చెరుకు రవి వచ్చినటువంటి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు

## విలేకరులకు డైరీ పెన్ను అందజేసిన చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి



పోరుమామిళ్ల ప్రజాపాలన ప్రతినిధి: కడప జిల్లా పోరుమామిళ్ల మండలం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న తమ ఆఫీసు నందువైయస్సార్ జిల్లా కార్యదర్శి చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి పోరుమామిళ్ల మండలంలో పనిచేస్తున్న ప్రింట్ మీడియా ఎలక్ట్రాన్ మీడియా విలేకరులకు తమ వంతు వారికి స్వీట్ తినిపించి నూతన సంవత్సర శుభ సందర్భంగా డైరీ పెన్ను ఇచ్చి ప్రేమతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ఈయన సేవలు మరువలేనివి పేద బలహీన వర్గాలకి అన్ని వేళలో సహాయం చేసే వ్యక్తి చపా టీలక్ష్మీనారాయణ రెడ్డి గారు ఇలాంటి వ్యక్తులు విలేకరులకు సహాయం చేయడం ఎంతో ఆనందదాయకం గత సంవత్సరం కూడా అన్ని ప్రభుత్వ అధికారులకు మరియు విలేకరులకు అన్నివేళలో సహకరించి వ్యక్తి చాపాటి నారాయణ రెడ్డి గారు మంచి మనసు కలిగిన వ్యక్తి. ఈ కార్యక్రమంలో కడప విద్యార్థి విభాగ జిల్లా కార్యదర్శి చాపాటి సాయి నారాయణ రెడ్డి సిబ్బందిపాల్గొని విజయవంతం చేయడం జరిగింది బద్వేల్ డివిజన్ లో పనిచేస్తున్న స్నేహ టీవీ మాస్టర్ కి టీవీ ప్రజా పాలన దినపత్రిక విలేకర్ వరికుంట్ల పుల్లయ్య ఆలియాస్ రాజశేఖర్ వారికి కూడా డైరీ పెన్ను అందించడం జరిగిందిఅందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు

## అంగన్వాడీలకు మద్దతు తెలిపిన బిఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చలకూర పుష్పరాజు



నందిగామ జనవరి 1 ప్రజా పాలన ప్రతినిధి చా లాకా లంగా అంగన్వాడీ సిబ్బంది జీతాలు అలవెన్సులు త దితర సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్ర మాలు చేపట్టారు అదే క్రమంలో నందిగామ నియోజ కవర్గ అంగన్వాడి వర్కర్లు స్థానిక తాసిల్దార్ కార్యాల యం ఎదుట గత 20 రోజులుగా నిరసన వ్యక్తం చేస్తు న్నారు ఈ శిభిరాన్ని సోమవారం బీఎస్పీ రాష్ట్ర ప్రధా న కార్యదర్శి బచ్చలకూర పుష్పరాజ్ దర్శించి వారికి సంఘీభావం తెలియజేశారు ఈ సందర్భంగా వారికి నూతన సవంత్సర శుభాకాంక్షలు తెలిపారు.అంగ న్వాడీల న్యాయమైన కోర్కెలు తీర్చేవిధంగా ముఖ్య మంత్రి శ్రీ జగన్ మోహనరెడ్డి, తన ప్రభుత్వం నెరవే ర్చాలని డిమాండ్ చేశారు.

## ప్యూర్ పీపుల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు



బద్వేల్ ప్రజా పాలన ప్రతినిధి:కడప జిల్లా బద్వేల్ పట్టణంలో ప్యూర్ పీపుల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను పార్టీ కార్యాలయంలో నాయకులు ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రజలందరికీ హ్యాపీ న్యూ ఇయర్ విషెస్ తెలిపారు, 2024 కొత్త సంవత్సరంలో ప్రజలందరికి ఆయురఆరోగ్యాలతో ప్రజలందరూ సంతోషంగా గడపాలని ఆ దేవ దేవతల ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలకు ఉండాలని ఆకాంక్షించారు, రాబోవు ఎన్నికలలో ప్రజలందరూ సమన్వయం పాటించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఘర్షణలకు దూరంగా ఉండాలన్నారు, ఈ కొత్త సంవత్సరం అంతా ఆనందంగా గడపాలన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు నాయకులు ఏసోబు, మౌలాలి, జయరాజు, డి.ప్రసాద్, లక్ష్మయ్య, నరసింహులు, చిన్నయ్య, నాగ రత్నమ్మ, రవీంద్ర, కార్యకర్తలు పెంచలయ్య, భాషా, ప్రసాద్, రెడ్డమ్మ, ఓబులమ్మ, సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు సీతారామలక్ష్మి శుభాకాంక్షలు



భీమవరం, జనవరి 1 (ప్రజాపాలన ప్రతినిధి) : పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి ఆమె కుమార్తె, నీలోఫర్ హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఉషారాణితో కలిసి సోమవారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా తోట సీతారామలక్ష్మి మట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో తెలుగుదేశం-జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్య మంత్రిగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు. జిల్లాలోని తాజా రాజకీయ విషయాలను చంద్రబాబుతో చర్చించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ 2024 సంవత్సరంలో పార్టీ శ్రేణులు అంకిత భావంతో పనిచేస్తూ అలుపెరుగని పోరాట ప్రయత్నాలతో కొత్త శిఖరాలను చేరుకుంటూ కొత్త సవాళ్ళను ఎదుర్కొంటూ అద్భుతమైన విజయాలను అందుకోవాలని పిలుపునిచ్చారు.

# వైసీపీ జాబితా టెన్షన్..ఇంకా ఉంది

విజయవాడ, జనవరి 1,ప్రజాపాలన ప్రతినిధి : ఏపీ రాజకీయాలపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఫోకస్ పెట్టారా? వైసీపీ అలక ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లో చేర్పించేలా కసరత్తు చేస్తున్నారా? అందుకోసం రేవంత్ దూత ఒకరు అలక ఎమ్మె?ల్యేలకు టచ్‌లో ఉన్నారా? కాంగ్రెస్‌లో చేరితే హైదరాబాద్‌లో మీ ఆస్తులు పదిలం.. మీరు కాంగ్రెస్‌లో చేరితే మీ వ్యాపారాలకు సహకరి స్తామంటూ నేతలను వలలో వేసుకునే ప్రయత్నం చేస్తున్నారా? ఈ ప్లాన్ సక్సెస్ అయితే వైసీపీ ఓట్లు చీలి టీడీపీకి లాభం చేకూరనుందా? అంటే అవుననే సమాధానం వస్తోంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో తన మార్కును చూపించుకునేందుకు, కనీసం 40 మంది అలక ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లో చేర్పించి తన సత్తా ఏంటో నిరూపించుకునేందుకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నాలు చేస్తుండం వైసీపీ నేతలను ఇరకాటంలో పడేసింది. అలక నేతలు కూడా కాంగ్రెస్‌లో చేరేందుకు ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలకు ముందే రాజకీయ వేడి మొదలైంది. రాష్ట్ర విభజన నాటి నుంచి ఏపీలో కాంగ్రెస్ పార్టీ నామరూపాల్లేకుండా పోగా.. తెలంగాణలో మాత్రం సీఎం రేవంత్ రెడ్డి రూపంలో పుంజుకుంది. అదే ఒరవడిని ఏపీలో తీసుకొచ్చి రెండు తెలుగు రాష్ట్రాల్లో తన మార్కును చూపిం చుకునేందుకు తెలంగాణ సీఎం కసరత్తు చేస్తున్నారు. ఏపీలో సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండడంతో రోజుకో కథనం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తాజాగా ఏపీ సీఎం జగన్ అభ్యర్థులను మార్చే పనిలో ఉండగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఏపీలో దాదాపు 40 మందిని కాంగ్రెస్ పార్టీలో చేర్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు.అందు కోసం ఆయన తన దూతను అలక ఎమ్మె?ల్యేలపై ఫోకస్ చేయాలని ఆదేశాలివ్వడంతో ఆ దూత అదే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. తను అనుకున్నది అనుకున్నట్లు జరగాలని, జరుగుతుందని నమ్మే కొద్ది మందిలో జగన్ ఒకరు. ఆయన 70 మంది అభ్యర్థులను మార్చడమో తీసేయడమో చేస్తున్నారు. అయితే జగన్ కొత్తవారిని పెట్టి గెలిపిద్దామనుకుంటే రేవంత్‌రెడ్డి




జగన్‌కు భారీ షాకిచ్చారు. ఏపీలో ఏ పార్టీ ఎమ్మెల్యేకైనా తెలంగాణలో ఆస్తులు, వ్యాపారాలు ఉంటాయన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జగన్ మార్చిన ఎమ్మెల్యేలతో రేవంత్ దూత ఒకరు వివరాలు సేకరిస్తున్నారు.వారిని హైదరాబాద్‌లో మీ వ్యాపారాలకు సహకరిస్తాం.. కాంగ్రెస్‌లో చేరండి.. ఎలాగో 2024లో మోడీకి సీట్లు తగ్గుతాయి.. 2029లో కచ్చితంగా కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది.. మీరు కాంగ్రెస్‌లో చేరితో మంచి భవిష్యత్తు ఉంటుందని చెప్పి వారిని తమ వైపునకు తిప్పుకునే ప్రయత్నాలు చేస్తుండడం వైసీపీని ఇరకాటంలో పడేసింది. చాలా మంది వైసీపీ అలక ఎమ్మె?ల్యేలు రేవంత్ దూతకు సమ్మతం తెలుపుతున్నట్లు సమాచారం. వాస్తవానికి జగన్ వదిలేసిన ఎమ్మెల్యేలకు ఇది బంపరాఫర్ అనే చెప్పాలి. ఎందుకంటే దీర్ఘకాలంగా చూసుకుంటే రేవంత్ సరసన చేరడమే వారికి ఎక్కువ ఉపయోగం. కాబట్టి చాలామంది రేవంత్ దూతకు టచ్‌లో ఉన్నట్లు తెలుస్తోం ది.తెలం గాణ సీఎం ప్లాన్ సక్సెస్ అయితే మాత్రం ఏపీ వైసీపీలో భారీ స్థాయిలో ఓట్లు చీలనున్నాయి. దాదాపు 40 మందిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడమే లక్ష్యంగా పెట్టుకోవ డంతో టీడీపీకి కలిసి రానుందని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ తరపున పరోక్షంగా టీడీపీని గెలిపించే అవకాశాలున్నాయని రాజకీయ విశ్లేషకులు చర్చించుకుం టున్నారు. ఏపీ వైసీపీలో అలక ఎమ్మెల్యేలతో రేవంత్ దూత ఎలాగూ సీటు రానపుడు మీరు ఆ పార్టీలో ఉన్నా ఉపయోగం లేదని, ఈ ఐదేళ్లు మీ వ్యాపారాలు బాగుంటాయని, ఒక వేళ మీకు బలం ఉంటే ఈ ఎన్నికల్లో గెలుస్తారు.. కానీ పార్టీ మీద ఇపుడు జనంలో నెగెటివిటీ లేదు.కాబట్టి కాంగ్రెస్‌లో చేరండి అని రేవంత్ దూత బ్రెయిన్ వాష్ చేస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం వైఎస్ షర్మిలకు పార్టీ పగ్గాలు ఇవ్వను న్నారనే వార్తలు విన్పిస్తున్న నేపథ్యం లో ఆమెకూ ఈ ప్లాన్ కలిసి రానుందనే చర్చ సాగుతోంది. మొత్తానికి జగన్ అనుకున్నది ఒకటి, అవుతున్నది ఒకటి.. రేవంత్ ప్లాన్ సక్సెస్ అయితే వైసీపీ ఓటు భారీగా చీలి వైసీపీ కుదేలవడం ఖాయంగా కన్పిస్తోంది. ఎమ్మెల్యేలు కూడా రేవంత్ దూత మాట విని కాంగ్రెస్‌లో చేరితే రేపటి రోజున టీడీపీ అధికారం లోకొచ్చినా తమకు ఏ ప్రమాదం ఉండదని భావిస్తున్న ట్లు సమాచారం. వైఎస్ఆర్‌సీపీలో అభ్యర్థుల కసరత్తు జరుగుతోంది. డిసెంబర్ 31లోపు 50 మంది ఇంచార్జుల మార్పుతో రెండో జాబితా వస్తుందని వారంతా.. ఒకటో తేదీ నుంచి పెన్షన్ కానుక పంపిణీతో ప్రజల్లోకి వెళ్లడం ప్రారంభిస్తారని నాలుగు రోజులుగా చెబుతున్నారు. కానీ ఆ జాబితా మాత్రం విడుదల కాలేదు సరి కదా.. మెల్లగా పాత అభ్యర్థులకే టిక్కెట్లు ఖరారు చేస్తున్న ట్లుగా సమాచారం ఇస్తున్నారు. తొందరపడి నిర్ణయాలు తీసుకోవద్దన్న సంకేతాలు పంపుతు న్నారు. దీంతో వైఎస్ఆర్‌సీపీలో మళ్లీ యూటర్న్ నిర్ణయాలు జరుగుతున్నాయన్న అభిప్రాయం విని పిస్తోంది. అభ్యర్థుల మార్పుపై సీఎం జగన్ పునారా లోచిస్తున్నారని.. మారు తున్న రాజకీయంతో పాటే వ్యూహా లను కూడా మార్చు కోవాలనుకుం టున్నారని అంటున్నారు. కాంగ్రెస్ పార్టీకి షర్మిల అధ్యక్షురాలు కావడం ఖాయమన్న ప్రచారం కొంత కాలంగా జరుగుతోంది. ఇటీవల ఏపీ కాంగ్రెస్ నేతలందర్నీ పిలిపించుకున్న హైకమాండ్ దాదాపుగా ఇదే సందేశాన్ని ఇచ్చింది. ఇక లాంఛనంగా షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరి ఆ పార్టీ బాధ్యతలను తీసుకోవడవే మిగిలింది. అప్పుడే షర్మిల వల్ల ఎవరికి నష్టం అన్నదానపై చర్చలు ప్రారంభమయ్యాయి. ఎవరికి నష్టమో.. ఆ పార్టీ అగ్రనేతలకు బాగా తెలుసు. అందుకే షర్మిల వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. తాను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టి కడప నుంచి పార్లమెంట్ కు పోటీ చేస్తానని సంకేతాలు పంపుతున్నారు. అదే సమయంలో క్రిస్మస్ పండుగకు టీడీపీ ముఖ్య నేతలకు ఎప్పుడూ లేని విధంగా గిఫ్ట్‌లు పంపారు. ఇవన్నీ రాజకీయంగా వ్యూహాత్మకంగా జరుగుతున్న పరిణామాలే. షర్మిల కాంగ్రెస్ పార్టీలోకి వస్తే. దళిత, మైనార్టీల్లో ఓ పది శాతం మంది కాంగ్రెస్ వైపు మళ్లినా అది ఎవరికి డ్యామేజ్ జరుగుతుందనేదానిపై రాజకీయవర్గాలకుభిన్నాభిప్రాయాలు లేవు. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థుల కొరత కూడా ఉండదు. టిక్కెట్ రాదని తెలిసి వైసీపీకి గుడ్ బై చెప్పేసిన మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే తాను షర్మిల వెంట నడుస్తానని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీలో షర్మిల చేరిక ఖాయమని ఆయన నిర్ధారణకు రావడంతోనే ఈ ప్రకటన చేశారని ప్రత్యేకంగా చెప్పా ల్సిన పని లేదు. ఇక జగన్మోహన్ రెడ్డి టిక్కెట్లు నిరాకరిస్తున్న వారిలో ఎక్కువ మంది వైసీపీలో ఉండే అవకాశం లేదు. ఎందుకం?ట.. టిక్కెట్లు పొందే నేతలు తమను రాజకీ యంగా నిర్వీర్యం చేయాలని అనుకుంటారు. పార్టీని వీడటం తప్ప మరో మార్గం లేదు. వీరందరికీ టీడీపీ, జనసేనల్లో చాన్స్ దొరకదు.

## గోదావరి జిల్లాల క్లీన్ స్వీపే...లక్ష్యం

కాకినాడ, జనవరి 1,ప్రజాపాలన ప్రతినిధి : ఉభయ గోదావరి జిల్లాల విషయంలో పవన్ స్పష్టమైన వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. వైసీపీకి ఒక్క సీటు కూడా రాకూడదని భావిస్తున్నారు. టిడిపి, జనసేన మధ్య ఓట్ల బదలాయింపు సక్రమంగా జరగాలని ప్రణాళిక రూపొందిస్తున్నారు. ఒక్క సీటు కూడా జార విడవకూడదు అని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీతో సమన్వయం ముఖ్యమని సూచిస్తుండడం విశేషం. కాకినాడలో పార్టీ శ్రేణులతో గత మూడు రోజులుగా సమావేశం అయ్యారు. జనవరి 3 తరువాత మళ్లీ ఈ సమీక్షలను కొనసాగించాలని నిర్ణయించారు.రాష్ట్రంలో అధికారంలోకి రావాలంటే ఉభయగోదావరి జిల్లాలో కీలకం. అందుకే ఈ జిల్లాల్లో వైసీపీకి కనీస ప్రాతినిధ్యం బ కాకపోవడం దక్కకూడదని పవన్ భావిస్తున్నారు. టిడిపితో కలిసి పకడ్బందీగా అడుగులు వేస్తే ఇది సాధ్యమని పవన్ అంచనా వేస్తున్నారు. రెండు వరాల కిందట మంగళగిరిలో ఉభయగోదావరి జిల్లాల నేతలతో పవన్ సమావేశమయ్యారు. ఇప్పుడు కాకినాడ వేదికగా నియోజకవర్గాల రివ్యూకు శ్రీకారం చుట్టారు. కేవలం జనసేన పరిస్థితిని తెలుసుకోవడమే కాదు.. టిడిపి తో ఎలా కలిసి ముందుకు వెళ్లాలి అన్నదానిపై పార్టీ శ్రేణులతో చర్చించారు. కాకినాడ లోక్సభ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్చార్జిలతో విడివిడిగా మాట్లాడారు. పార్టీ బలాబలాలతో పాటు టిడిపి నేతలతో ఉన్న సాన్నిహిత్యాన్ని తెలుసుకునే ప్రయత్నం చేశారు. న్యాయవాదులు, వైద్యులు, నియోజకవర్గ ప్రముఖులతో పవన్ సమావేశమయ్యారు.వారి సలహాలు, సూచనలను తీసుకున్నారు.ఉభయగోదావరి జిల్లాల్లో జనసేన బలంగా ఉంది. ఇది అధికార పార్టీకి సైతం కలవరపాటుకు గురి చేసే అంశం. అందుకే తెలుగుదేశం పార్టీతో పొత్తు విచ్ఛిన్నానికి ఎంతలా ప్రయత్నాలు చేయాలో.. ఆ పార్టీ అంతగా చేస్తుంది కూడా. సీట్ల సర్దుబాటు, ఓట్ల బదలాయింపు సమయంలో రెండు పార్టీల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తుంది. అందుకే పవన్ ఈ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. రెండు పార్టీల మధ్య పొత్తు ఎందుకు? సీట్ల సర్దుబాటు వద్ద తలెత్తే అంశాలు ఏమిటి? ఓట్ల బదలాయింపు ఎలా జరగాలి? అనే అంశాలపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. అందుకే కాకినాడలో మూడు రోజుల పాటు బస చేసి నియోజకవర్గాల రివ్యూలు జరిపారు. జనవరి 3 తర్వాత మరో మూడు రోజులు పాటు ఈ సమీక్షలను కొనసాగించనున్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఉభయగోదావరి జిల్లాలో ఒక్క సీటు కూడా వైసిపి గెలవకుండా చేయాలన్నదే పవన్ నిర్ణయం.పవన్ దూకుడు చూస్తుంటే అధికార పార్టీలో ఒక రకమైన కలవరం ప్రారంభమైంది.


## నెల్లూరులో జోరు పెంచిన నారాయణ



నెల్లూరు, జనవరి 1,ప్రజాపాలన ప్రతినిధి :మాజీ మంత్రి నారాయణ ఈసారి విజయం కోసం మరింత కసిగా పనిచేస్తున్నారు. మంత్రి పదవిలో ఉండి కూడా తాను ఓడిపోయిన నెల్లూరు సిటీ నియోజ కవర్గం లోనే ఈసారి గెలిచి చూపిస్తానం టున్నారు.టీడీపీ నుంచి నారాయణ అభ్యర్థిత్వం ఖరారైంది. వైసీపీలో అన్నీ అనుకున్నట్టు జరిగితే అనిల్ కుమార్ యాదవ్ ఆయనకు ప్రత్యర్థిగా మారుతారు. ప్రస్తుతానికి సిట్టింగ్ ఎమ్మెల్యేగా అనిల్ ఇక్కడ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఆయనకి పోటీగా నారాయణ కూడా ఫుల్ టైమ్ ఈ నియోజకవర్గంపై ఫోకస్ పెట్టారు. చేరికలు, వివిధ కార్యక్రమాలతో ఆయన బిజీ అయ్యారు.నెల్లూరు సిటీ నియోజకవర్గానికి సంబం ధించి ఈరోజు 300మంది ఆటో కార్మికు లు టీడీపీలో చేరారు. నారాయణ కూడా ఆటో డ్రైవర్ డ్రస్సులో ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఖాకీ చొక్కా వేసుకుని వారిలో కలసిపోయారు. ఆటో డ్రైవర్లను ఆప్యాయంగా పలకరించారు. వారికి కండువాలు కప్పి టీడీపీలోకి స్వాగతం పలికారు. ఆటోయజమానులు, డ్రైవర్లు, కార్మికుల సమస్యలపై తాము ప్రత్యేక దృష్టి సారించావుని తెలిపారు నారాయణ. ఈ మేరకు ఆయా ప్రాంతాల్లో డివిజన్ల పర్యటనకు వెళ్లినప్పుడు తాము ప్రత్యేకంగా వారితో మాటాడు తున్నట్లు చెప్పారు. తాను కూడా ఓ కార్మికుని కుటుంబం నుంచి వచ్చినవా డినేనని, తన తండ్రి ప్రైవేట్ బస్సు కండెక్టర్ అని చెప్పారు నారాయణ. తన మేన మామ కూడా కార్మికుడేనని.. సమస్యలు తెలిసిన వ్యక్తిని కాబట్టే కార్మికుల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. నగరంలోని ప్రతి ఒక్క కార్మికుడి ఇంటికి వెళ్లి కష్టనష్టాలు తెలుసుకుంటానన్నారు నారాయణ. పిల్లలను బాగా చదివిం చాలని వారికి సూచించారు.తాను మంత్రి గా ఉన్నప్పుడు నెల్లూరు వీఆర్ హైస్కూల్ లో పేదపిల్లల కోసం రెసిడెన్షియన్ కాలేజీ ఏర్పాటు చేసి, 6 లక్షల రూపాయ లతో నారాయణ కాలేజీ స్టాఫ్‌తో విద్య చెప్పించా మన్నారు. తన పర్యటనలో ఓ విద్యార్థి ఆ స్కూల్ గురించి గొప్పగా చెప్పారని.. అలాంటి స్పందనలు విన్నప్పుడు తనకు సంతోషం కలుగుతుందని చెప్పారు నారా యణ. నిరుపేదల కోసం ఎంతో చేసిన తాము ఆర్భాటాలకు పోలే దని, మిగతా వాళ్లలాగా కొంచెం చేసి ఎక్కువ చెప్పుకోవడం తమకు తెలియదన్నారు. ఆటో యజమా నులు, కార్మికులతో పాటు నిరుపేదల కోసం..43 వేల ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టామని.. నిర్మాణాలు పూర్తయి పేదలకు ఇవ్వబోయే సమయానికి ఎన్నికలు రావడంతో ఆ పని సాధ్యం కాలేదని వివరించారు. ఆ తర్వాత వైసీపీ గెలిచినా.. ఆ ఇళ్లను పేదలకు ఇవ్వకుండా నాశనం చేశారని మండిపడ్డారు నారాయణ. తాను ఎమ్మెస్సీ చదివే వరకు తాటాకుల ఇంట్లోనే ఉన్నానని చెప్పారు నారాయణ. అక్కడ ట్యూషన్ చెప్పా నని, తన ఫస్ట్ స్టూడెంట్ ఆనం వెంకటరమణారెడ్డి అని చెప్పారు. తాను ఏ స్థాయిలో ఉన్నా పేదల కష్టాలు తెలిసిన వ్యక్తినని, మాటలు చెప్పే వ్యక్తిని కాదని, ఇచ్చిన మాటను నిలబెట్టుకుం టానని చెప్పారు నారాయణ. నెల్లూరులో ఓ పేదకుటుంబంలో పుట్టి ఉన్నత స్థితికి ఎదిగాను కాబట్టే తనవం తుగా నెల్లూరును విస్తృతంగా అభివృద్ధి చేశానన్నారు. సిటీలో పోటీని ఈసారి నారాయణ ఆషామాషీగా తీసుకోవట్లేదు. మంత్రి హోదాలో ఉండి 2019లో ఆయన ఎన్నిక ఓడిపోయారు. గెలుపుపై ఉన్న ధీమానే ఆయన ఓటమికి కారణం అనేది తెలిసిన విషయమే. స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయిన ఆయన.. ఈసారి మాత్రం టీడీపీ జెండా ఎగురవేస్తానంటున్నారు. నెల్లూరు అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని చెబుతున్నారు నారాయణ.



# దేవర అప్డేట్ కి టైమ్ ఫిక్స్!




గ్లోబల్ స్టార్, యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రధాన పాత్రలో, టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వం లో తెరకెక్కుతున్న భారీ యాక్షన్ ఎంటర్టైనర్ దేవర. ఏప్రిల్ 5, 2024 న వరల్డ్ వైడ్ గా థియేటర్ల లో రిలీజ్ కానున్న ఈ సినిమా పై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ఈ చిత్రం నుండి రిలీజైన ప్రచార చిత్రాలు ఆడియెన్స్ ను విశేషం గా ఆకట్టుకున్నాయి. న్యూ ఇయర్ సందర్భంగా మేకర్స్ దేవర చిత్రం కి సంబంధించిన అప్డేట్ పై ప్రకటన చేయడం జరిగింది. దేవర చిత్రం కి సంబంధించిన అప్డేట్ జనవరి 1 వ తేదీన ఉదయం 11:07 గంటలకు రిలీజ్ కానుంది. యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఈ అప్డేట్ ను రివీల్ చేయనున్నారు. అయితే ఈ చిత్రం కి సంబంధించిన గ్లింప్స్ రిలీజ్ పై రేపు క్లారిటీ రానుంది. ఈ అప్డేట్ తో ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ చిత్రం లో జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తుండగా, బాలీవుడ్ స్టార్ యాక్టర్ సైఫ్ అలీఖాన్ కీలక పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రం పై భారీ అంచనాలు నెలకొన్నాయి.

# టైం ట్రావెల్ స్టోరిలో దళపతి విజయ్




దళపతి విజయ్ నటించిన లియో బ్లాక్ బస్టర్ విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు తదుపరి చిత్రం దళపతి 68 మేకర్స్ ఈ సినిమా నుంచి అతడి లుక్ సినిమా టైటిల్‌ను ఆవిష్కరించారు. వెంకట్ ప్రభు ఈ చిత్రానికి దర్శకుడు. సినిమా ఫస్ట్ గ్లింప్స్ పోస్టర్ అభిమానుల్లో ఉత్కంఠను రేపుతోంది. ఆదివారం నాడు దళపతి విజయ్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను షేర్ చేసారు. దీనికి తాత్కాలికంగా దళపతి 68 అని పేరు పెట్టారు. కానీ పోస్టర్ లో సినిమా టైటిల్‌ను కూడా వెల్లడించారు. ఆల్ టైమ్ గ్రేటెస్ట్ అనేది టైటిల్. పోస్టర్‌లో విజయ్ రెండు విభిన్న వయసులు కల వ్యక్తిగా ద్విపాత్రాభినయం స్పష్టంగా కనిపిస్తోంది. బ్యాక్‌గ్రౌండ్‌లో ఫైటర్ ప్లేన్ - పారాచూట్ .. వైమానిక దళ అధికారిగా యూనిఫాం ధరించి కనిపించాడు విజయ్. కాంతి చీకటిని మింగేయగలదు.. కానీ చీకటి కాంతిని వినియోగించదు అనే ట్యాగ్‌లైన్ కూడా పోస్టర్ లో ఉంది. దీనికి అభిమానుల నుంచి అద్భుత స్పందన వచ్చింది. కచ్చితంగా నువ్వే ఆల్ టైం గ్రేట్ అన్నా అని ఒక కామెంట్ రాసారు. మరొకరు దళపతికి సరైన టైటిల్ అని వ్యాఖ్యానించారు. కింగ్ ఈజ్ బ్యాక్ టు స్లే అని వేరొకరు రాశారు. మరో బ్లాక్ బస్టర్ కన్ఫర్మ్ అని .. అని అభిమానులు వ్యాఖ్యానించారు. మరొకరు భారతీయ సినిమా నిజమైన గోట్ ఇక్కడ ఉంది అని రాశారు. హనీరోజ్ అదరగొట్టిందిగా ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్ చిత్రానికి వెంకట్ ప్రభు దర్శకత్వం వహిస్తున్నారు. వెంకట్ ప్రభు- దళపతి విజయ్‌ల కలయికలో మొదటి సినిమా ఇది. ఈ చిత్రంలో మైక్ మోహన్, ప్రశాంత్, ప్రభుదేవా, స్నేహ, లైలా, జయరామ్, మీనాక్షి చౌదరి, యోగి బాబు తదితరులు నటించారు. నిర్మాత అర్చన తన ఖాతాలో ఫస్ట్ లుక్ గురించి ట్వీట్ చేస్తూ, అని అన్నారు. టైమ్ ట్రావెల్ ఆధారంగా రూపొందించిన చిత్రమిదని ప్రచారం ఇప్పటికే ప్రచారం ఉంది. ఇందులో విజయ్ ద్విపాత్రాభినయం చేస్తాడు. ఒక పాత్రలో 19 ఏళ్ల యువకుడిగా .. మరొక పాత్రలో ఏజ్డ్ పర్సన్ గా కనిపిస్తాడు. ఈ చిత్రానికి యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తుండగా, సిద్ధార్థ నుని సినిమాటోగ్రాఫర్. ఈ సినిమా షూటింగ్ ఈ ఏడాది అక్టోబర్‌లో ప్రారంభమైంది. అయితే ఈ చిత్రం విడుదల తేదీని ఇంకా ప్రకటించాల్సి ఉంది.

## "కుర్చీ మడతపెట్టి" లో మరో క్రేజీ స్టెప్!




సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రధాన పాత్రలో, డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ ఎంటర్టైనర్ గుంటూరు కారం జనవరి 12, 2024 న వరల్డ్ వైడ్ గా థియేటర్ల లో రిలీజ్ కి రెడీ అయిపోయింది. సినిమా నుండి రిలీజైన ప్రచార చిత్రాలకి ఇప్పటికే ప్రేక్షకుల నుండి, అభిమానుల నుండి సూపర్ రెస్పాన్స్ వస్తోంది. రీసెంట్ గా రిలీజైన కుర్చీ మడతపెట్టి పాటకి అన్ని చోట్ల నుండి బ్లాక్ బస్టర్ రెస్పాన్స్ వస్తోంది. ఈ పాటలో యంగ్ బ్యూటీ శ్రీ లీల తో సూపర్ స్టార్ మహేష్ బాబు వేసిన స్టెప్పులు విశేషం గా ఆకట్టుకుంటున్నాయి.అయితే మేకర్స్ రిలీజ్ చేసిన సాంగ్ లో ఒక క్రేజీ స్టెప్పు ను దాచినట్లు తెలుస్తోంది. మ్యూజిక్ డైరెక్టర్ థమన్ సోషల్ మీడియాలో ఇంట్రెస్టింగ్ పోస్ట్ ఒకటి వైరల్ అవుతోంది. ఇంకో క్రేజీ స్టెప్ ఉందని, థియేటర్ల లో ఫ్యాన్స్ కి ఫీస్ట్ అంటూ చెప్పుకొచ్చారు. ఈ చిత్రం లో మీనాక్షి చౌదరి మరొక కీలక పాత్రలో నటిస్తోంది. ఈ చిత్రం పై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.



# ఈ ఏడాది సందడే సందడి







ఈ ఏడాది ఆరంభం నుండి సినిమా ప్రేక్షకులకు గొప్ప పండగ వాతావరణం కనపడుతోంది. సంక్రాంతి, వేసవి, దసరా, దీపావళి ఇలా ప్రతి పండగకు వరుసగా పెద్ద హీరోల సినిమాలు విడుదలవుతున్నాయి. ముందుగా సంక్రాంతి పండగకు 'గుంటూరు కారం'తో మహేష్‌బాబు, 'నా సామిరంగ'తో నాగార్జున, 'సైంధవ్'తో వెంకటేష్, 'ఈగల్'తో రవితేజ వంటి పెద్ద నటులు పోటీపడుతుంటే, కుర్ర హీరో తేజ సజ్జా కూడా 'హనుమాన్'తో వచ్చేస్తున్నాడు. తెలుగులో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న తమిళ హీరో ధనుష్ కూడా ఈ సంక్రాంతికి 'కెప్టెన్ మిల్లర్'తో పలకరిస్తున్నాడు. ఈ సినిమాల మధ్యలో 'సర్కారు నౌకరి' అంటూ సింగర్ సునీత తనయుడు డెబ్యూ మూవీతో వస్తున్నాడు. 'తంగలాన్' అంటూ విక్రమ్, రోహిత్ 'ప్రతినిధి-2', రజనీకాంత్ 'లాల్ సలామ్'తో వస్తున్నారు. థియేటర్ల సర్దుబాటు కాక కొన్ని సినిమాలు పండగ బరి నుండి తప్పుకున్నా జనవరిలోనే విడుదలకు సిద్ధంగా ఉన్నాయి.


ఫిబ్రవరిలో 'టిల్లు స్క్వేర్'తో సిద్ధు జొన్నలగడ్డ, వరుణ్‌తేజ్ 'ఆపరేషన్ వాలంటైన్', సందీప్ కిషన్ 'ఊరు పేరు భైరవకోన'తో సిద్ధంగా ఉన్నారు. ఇక మార్చిలో విజయ్‌దేవర కొండ 'ఫ్యామిలీస్టార్'తో వస్తున్నారు. 'డబుల్ ఇస్మార్ట్' అంటూ రామ్ కూడా మార్చికే రెడీగా ఉన్నారు. విశ్వక్‌సేన్ 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'తో వస్తున్నారు.

**వేసవి జాతర**

ఇక వేసవిలో ఎన్‌టిఆర్ అభిమానులు తెగ సంబరపడిపోయేలా 'దేవరా' చిత్రం విడుదలవుతోంది. ఎన్‌టిఆర్, కొరటాల కాంబినేషనల్లో ఏప్రిల్‌కి వస్తోందీ చిత్రం. అలనాటి సీనియర్ హీరోయిన్ శ్రీదేవి కూతురు జాహ్నవి కపూర్ ఈ చిత్రంతో తెలుగు తెరకి పరిచయమవుతోంది.

అలాగే వైజయంతి మూవీస్ బ్యానర్‌పై ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిన ప్రభాస్ నటించిన 'కల్కి 2898ఎడి' చిత్రం మే నెలలో విడుదల చేస్తామని చిత్రబృందం గతంలోనే ప్రకటించింది. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో అమితాబ్‌బచ్చన్, కమల్‌హాసన్, దీపికా పదుకొనే, దుల్కర్ సల్మాన్ వంటి ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు.





అలాగే శంకర్ దర్శకత్వంలో రామ్‌చరణ్ హీరోగా చేసిన 'గేమ్ ఛేంజర్' కూడా వేసవికి సిద్ధమైంది. ఇంకా రిలీజ్ డేట్ ప్రకటించని ఈ చిత్రంలో రామ్‌చరణ్ ద్విపాత్రాభినయం చేస్తున్నారు. కియారా అద్వానీ, ఎస్‌జె సూర్య, అంజలి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇలా వేసవికి కూడా పెద్ద హీరోల సినిమాలు క్యూ కట్టాయి.





**పోటీ లేకుండా**

వరుసగా అందరు స్టార్లు బాక్సాఫీసు బరిలో నిలుస్తుంటే ఎప్పుడో షూటింగ్ మొదలుపెట్టిన 'పుష్ప-2' మాత్రం ఆగష్టులో విడుదలకు సిద్ధమై తనకు పోటీ లేకుండా చేసుకుంటోంది. అల్లు అర్జున్, సుకుమార్ కాంబినేషన్‌లో వస్తోన్న ఈ చిత్రం 'పుష్ప'కి సీక్వెల్‌గా తెరకెక్కుతోంది.





**శరవేగంగా చేస్తున్నారు..**

పవన్‌కళ్యాణ్ నటిస్తున్న 'హరిహరవీరమల్లు', 'ఓజీ' చిత్రాలను కూడా ఈ ఏడాదే విడుదల చేస్తారని వార్తలు వినిపిస్తున్నాయి. తాజాగా మొదలుపెట్టిన చిత్రాల షూటింగులు కూడా శరవేగంగా జరిగిపోతున్నాయి. బాబీ దర్శకత్వంలో బాలకృష్ణ హీరోగా తెరకెక్కుతోన్న ఎన్‌బికె-109 కూడా 2024కి సిద్ధం చేస్తున్నారు. 'బింబిసార' చిత్ర దర్శకుడు వశిష్టతో చిరంజీవి చేస్తున్న 'మెగా-156' షూటింగ్ కూడా వేగంగా సాగిపోతోంది. వివేక్ ఆత్రేయతో నానీ మొదలుపెట్టిన 'సరిపోదా శనివారం' చిత్రం కూడా ఈ ఏడాదే విడుదల చేయాలని చూస్తున్నారు. ఆగస్టుకు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. నాగచైతన్య, సాయిపల్లవి జంటగా నటిస్తున్న 'తండేల్' చిత్రీకరణ కూడా తాజాగా మొదలైంది. 2024లోనే విడుదల చేయాలని చిత్రబృందం ఆలోచిస్తోంది.





**పరభాషా చిత్రాలు కూడా..**

వీళ్లందరితో పాటు తమిళ హీరోలు కూడా ఈ ఏడాది తెలుగు అభిమానులను ఖుషీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. ధనుష్, రజనీకాంత్‌తో పాటు 'అయలాన్' అంటూ శివకార్తికేయ వస్తున్నారు. సూర్య 'కంగువ'తో బరిలోకి దిగుతున్నారు. కమల్ అభిమానులు ఎప్పటి నుండో ఎదురుచూస్తున్న చిత్రం 'ఇండియన్ -2'. కమల్‌హాసన్, శంకర్ కాంబినేషనల్లో తెరకెక్కుతోన్న ఈ చిత్రంపై భారీ అంచనాలే ఉన్నాయి. ఇది కూడా ఈ ఏడాదే విడుదల చేయాలని చిత్రబృందం శరవేగంగా షూటింగ్ చేస్తోంది. మలయాళం, కన్నడ చిత్రాలు కూడా ఈ ఏడాదికి ముస్తాబవుతున్నాయి. మోహన్‌లాల్, ముమ్ముట్టి, రిషబ్‌శెట్టి, ఫాహద్ ఫాజిల్ వంటి ప్రముఖ నటీనటులు ప్రేక్షకులను అలరించనున్నారు. ఇలా ఈ ఏడాదంతా సినిమా జాతర కనిపిస్తోంది.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.